తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 295 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 7 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





# పౌరసరఫరాల అక్రమాలపై నజర్..!

## బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పటిష్టంగా వ్యవహరిస్తున్నారు.



## కాంగ్రెస్ సర్కారు మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టాలి

కృష్ణాలో హక్కులను కాపాడేందుకు పోరాడాల్సిందే: కేసీఆర్

.. వివరాలు 2లో

## ఈ నెల 21న విడుదల కానున్న ఎప్‌సెట్

వెల్లడించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి

.. వివరాలు 2లో



## విద్యార్థినుల ఆత్మహత్యపై అధికారుల స్పందనకు ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్సీ కవిత ట్వీట్

నిష్పక్షపాతంగా విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

.. వివరాలు 2లో



## కాంగ్రెస్ పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం

రేషన్ కార్డులపై ఊసెత్తడంలేదు ఆరు గ్యారంటీలపై తీవ్ర విమర్శలు

.. వివరాలు 2లో



## ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉంది

ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ వంటి అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వింటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వపక్షాన

మిగతా 2 లో




# స.హ దరఖాస్తులలో నిర్లక్ష్యం

## సీఎం రేవంత్‌కు పిర్యాదు

కమిషనర్ల పర్యవేక్షణ లేక సమాచారం ఇవ్వట్లేదంటూ లేఖ

చట్టబద్ధమైన చట్టం అమలులో నిర్లక్ష్యానికి తగు చర్యలను కోరిన దరఖాస్తుదారుడు

వివరాలు 2 లో

## నేటి నుంచి మేడారం జాతర ఘట్టం ప్రారంభం




2 లో..

నేడు ప్రారంభం కానున్న మొదటి గట్టం "గుడి మెలిగే పండుగ"

సిద్ధమవుతున్న సమ్మక్క సారలమ్మ పూజారులు



2 లో..

## ఎంపీ విజయసాయిరెడ్డిపై కాంగ్రెస్ నేత కాల్వ సుజాత ఫిర్యాదు

ప్రభుత్వం కూలిపోతుందంటూ చేసిన వాఖ్యలపై కంప్లైంట్

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కొలువుల భర్తీకి న్యాయ సవాళ్ళు

సుదీర్ఘ కాలం నిరుద్యోగుల నిరీక్షణకు తెరదించుతూ గత ప్రభుత్వం హడావుడిగా ఏకకాలంలో పెద్ద మొత్తంలో ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేసినప్పటికీ అనుకున్నంత స్థాయిలో ఉద్యోగ భర్తీ ప్రక్రియను చేపట్టడంలో మాత్రం వెనుకబడిపోయింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన పలు పరీక్షలు పేపర్ లీకేజీ కారణంగా రద్దయ్యాయి. పరీక్షా నిర్వహణపై పలు ప్రశ్నలు సంధిస్తూ కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష సైతం రద్దయింది. ఇదిలా ఉండగా కోర్టులలో ఉన్న పలు కేసుల కారణంగా ఇప్పటికే నిర్వహించిన మరికొన్ని పరీక్షల ఫలితాలు కూడా వెలువడలేదు. మరికొన్ని పరీక్షలకు తేదీలను ప్రకటించలేదు. ఇటీవల రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేయడానికి సన్నద్ధమవుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే ఉన్న నోటిఫికేషన్లకు అనుబంధంగా మరికొన్ని నోటిఫికేషన్లను విడుదల చేయడంతో పాటు కొన్ని పరీక్షల తేదీలను ప్రకటించడానికి, నిర్వహించిన పరీక్షల ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే విడుదలైన నోటిఫికేషన్లలో ఉన్న న్యాయపర లోపాలను సవాలు చేస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ ఆటంకాలను అధిగమించకుండా ఉద్యోగ భర్తీ ప్రక్రియను మొదలు పెట్టినా ఎక్కడో ఒక చోట ఆగిపోయే ప్రమాదం ఉన్నదని, న్యాయపర చిక్కులకు పరిష్కారం చూపకుండా భర్తీ ప్రక్రియను కొనసాగించడం కత్తి మీద సాము లాంటిదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిష్ఠాత్మకంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని చూస్తున్న కొత్త ప్రభుత్వం విడుదల చేయనున్న కొత్త అనుబంధ నోటిఫికేషన్లలో, పాత నోటిఫికేషన్లలోనూ న్యాయపర అవరోధాలు కలగకుండా సరైన సవరణలు చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆశావహ అభ్యర్థులు సైతం కోరుతున్నారు. న్యాయపర చిక్కులను తొలగించకుండా హడావుడిగా నోటిఫికేషన్లను విడుదల చేయడం వల్ల గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని వారు వాపోతున్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా మహిళా అభ్యర్థులను భర్తీ చేసేటప్పుడు వారికి హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింపచేయాలని రాజేష్ కుమార్ దారియా కేసులో సుప్రీంకోర్టు విస్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును ఆధారంగా చేసుకుని సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22, 22ఎ లను సవరిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక రిజర్వేషన్లు అయిన మహిళా, స్పోర్ట్ కోటా, ఎక్స్‌సర్వీస్ మెన్ కోటాలకు రోస్టర్‌లో ఎలాంటి పాయింట్స్ కేటాయించకుండా కొత్త రోస్టర్‌ను జిఒ 77 ద్వారా తీసుకురావడం జరిగింది. హారిజంటల్ అంశం మీద తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖలలో మహిళలను హారిజంటల్ విధానం ద్వారానే భర్తీ చేశారు. కానీ అందుకు భిన్నంగా ఒకపక్క టిఎస్‌పిఎస్‌సి రోస్టర్‌లో ఎలాంటి మార్పు లేకుండా మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింప చేస్తామని చెబుతుండగా, మరోపక్క గురుకుల బోర్డు మాత్రం మహిళలను సమాంతరంగా కాకుండా నిలువుగానే భర్తీ చేస్తామని చెబుతుండడం వివాదాంశంగా మారింది. హారిజంటల్ అంశం ఇప్పటికీ కోర్టు పరిధిలో ఉండడం వల్ల నిర్వహించిన పరీక్షలకు ఫలితాలు వెలువడలేదు. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ఒక జిఒను తీసుకు రావడం వల్ల ఈ వివాదానికి తెరదించవచ్చు. 2022 విడుదల చేసిన గ్రూప్1 నోటిఫికేషన్‌లో పేర్కొన్న జిఒ 55 కు అనుగుణంగా రిజర్వేషన్ల వారీగా ప్రిలిమినరీ పరీక్ష నుండి మెయిన్స్‌కు 1: 50 చొప్పున ఎంపిక చేయడం కూడా వివాదానికి దారి తీసింది. గతంలో వెలువడ్డ అన్ని గ్రూప్ 1 నోటిఫికేషన్ ప్రిలిమినరీ స్థాయిలో ఎలాంటి రిజర్వేషన్లను పాటించకుండానే మెయిన్స్‌కు ఎంపిక చేసేవారు. ఇదే విషయాన్ని గతంలో బాలోజీ బదావత్ కేసులోనూ, జాఫర్ సాహెబ్ కేసులోనూ ప్రస్తావించడం జరిగింది. ఇదే విషయంపై కొంత మంది అభ్యర్థులు కోర్టును ఇప్పటికే ఆశ్రయించడం జరిగింది. కాబట్టి జిఒ 55 ను సవరణ చేయకపోతే ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశం ఉంది. అట్లే రోస్టర్ లో కూడా బిసి కమ్యూనిటీలో ఉన్న ఉప వర్గాలకు గల రిజర్వేషన్ వెయిటేజ్ ప్రకారంగా స్థానాన్ని కేటాయింపు చేయలేదని వివాదం కూడా రాజుకుంటున్నది. బిసి కమ్యూనిటీకి గల మొత్తం రిజర్వేషన్‌ను రోస్టర్‌లో లెక్కించి రిజర్వేషన్ వెయిటేజ్‌ని అనుసరించి బి(10%), డి(7%), ఎ(7%), ఇ(4%), సి(1%) లకు వరుస క్రమస్థానాలు కేటాయింపు చేయాలని కొంత మంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు.

ఇదిలా ఉండగా గ్రూప్ 1 కేటగిరిలో ఉన్న ఆర్‌టిఒ పోస్టుకు కనీస అర్హత డిగ్రీకి బదులుగా జిఒ 7 ద్వారా దాని కనీస అర్హతను మెకానికల్ ఇంజినీరింగ్/ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అర్హతగా మార్చడం కూడా వివాదానికి తెర లేచింది. సాధారణ పరిపాలన విభాగానికి చెందిన పోస్టులకు ప్రత్యేక సాంకేతిక అర్హత అక్కర్లేదనేది కొంత మంది అభ్యర్థులు వాదిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది అభ్యర్థులు కోర్టును సైతం ఆశ్రయించారని తెలుస్తున్నది. కొత్త ప్రభుత్వం కోర్టు పరిధిలో ఉన్న ఈ వివాదాలన్నింటికీ ముగింపు పలికి ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే దిశగా ప్రయత్నం చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని అభ్యర్థులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలబడి పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం!

# ఏజెన్సీ ప్రాంతాలలో రద్దు అయిన సొసైటీలు పునరుద్ధరించాలి

**– గౌడ సంఘం జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి**



ములుగు జిల్లా, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్):!బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ ములుగు జిల్లా జేఏసీ గౌడ్ ఐక్యవేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గట్టమ్మ వద్ద ఘనంగా సన్మానించి గీత కార్మికుల సమస్యల పైన పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ములుగు ఏజెన్సీ ప్రాంతంలో రద్దు అయిన సొసైటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. చనిపోయిన గీత కార్మిక కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని బిక్షపతి కోరారు ఏజెన్సీ ప్రాంతాలలో సొసైటీలు రద్దు వలన గీత కార్మికుడు తాటి చెట్టు నుండి పడి మరణిస్తే ఎక్స్గ్రేషియా రావడం లేదు అందుకే ఏజెన్సీ ప్రాంతాల్లో సొసైటీలు పునరుద్ధరించాలని ముంజల అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలని 10 గుంటలు కేటాయించాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని గౌడ జేఏసీ జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ కోరారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గౌడ గీత కార్మికుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది వినతి పత్రం సమర్పించిన వారిలో గౌడ జేఏసీ గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరు అశోక్ గౌడ్, గౌడ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముసునే పెల్లి కుమార్ గౌడ్, మల్లంపల్లి మండల గౌడ సంఘం నాయకులు కక్కర్ల సాంబయ్య గౌడ్, గౌడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కర్ల అశోక్ గౌడ్, చంద్రగిరి కుమార్ గౌడ్, గౌడ యూత్ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల రంజిత్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్ గౌడ జేఏసీ ములుగు జిల్లా నాయకులు గుండెబోయిన మహేందర్ గౌడ్, పంజాల తిరుపతి గౌడ్, గౌడ జేఏసీ జిల్లా కార్యదర్శి ఓడ రాజు గౌడ్, గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముస్లింపెల్లి మొండయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, తదితరులు ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి గౌడ సమస్యల పైన వినతి పత్రం అందజేశారు.

# బాల్కసుమన్ దిష్టి బొమ్మ దహనం





హన్మకొండ కేయూ, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు వద్ద ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నుమూల రేవంత్ రెడ్డి పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ను వెంటనే చటపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాకతీయ యూనివర్శిటీ ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ మోహమ్మద్ పాషా మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగుల 1200 మంది బలిదానాల శవాల పైన గద్దెనెక్కిన బాల్క సుమన్ మీకు కొంచెం మాతిస్థిమితం ఉంటే ఆలోచించి మాట్లాడాలి అనవసరమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో లేదు యూనివర్సిటీ లు అన్నీ ఏకమై దాడులకైనా వెనకాడ బొమ్మ అని హెచ్చరికలు జారీ చేస్తున్నాం .కేసీఆర్ కేటీఆర్ మోచేతి నీళ్లు తాగి వల్ల చెప్పులు మోసి వాళ్లకి కింద బానిస బతుకు బతికినటువంటి బాల్క సుమన్ మతిస్థిమితం లేకుండా ఇష్టం వోచినట్లు మాట్లాడితే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉకోమని నిన్ను ఎక్కడ కూడా బయట తిరగానియం మీ ఇంటి పైన దాడులకు ఐన సిద్ధమని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సెయింట్ పాల్ స్కూల్ అధినేత ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్, వరంగల్ యూత్ కాంగ్రెస్ పశ్చిమ ప్రెసిడెంట్ కంచర్ల నాగరాజ్, సెక్రటరీ ఆనంద్ ఈస్ట్ కాన్స్టెన్సీ ప్రెసిడెంట్ ఓని శ్రావణ్, శివ సాయి, సుజన్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరుణ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రాహుల్ రెడ్డి, అఖిల్, సుధీర్, సునీల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ బాల్క సుమన్.. నోరు అదుపులో పెట్టుకో

**– బీఆర్ఎస్ నాయకులను ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించాలి**

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఓటమితో స్పృహ కోల్పోయి నోరు పారేసుకున్న బాల్కసుమన్ కు చెప్పు దెబ్బల రుచి ఏంటో చూపిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరించారు. ఖబర్దార్ బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజల మధ్య తిరగనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆంధ్ర పాలకులు నాగార్జునసాగర్ నుంచి నీటిని తరలించిన ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడిన మాటలపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రండ మాటలు నేర్పింది కేసీఆర్ కాదా అని అలాంటి రండ మాటలు నేడు రిటన్ గిఫ్ట్ ఇస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకులను ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పిస్తామని అన్నారు. ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ నాయకులకు రోడ్లపై తిరిగేందుకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదని పక్కనే ఉండి బాల్క సుమన్ మాట్లాడించిన వనపర్తి మంత్రికి ఈ విషయం తెలియాలని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కాళీ అవబోతుందని, నాయకులు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాల్సిందిగా ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్, రాంచంద్రారెడ్డి, గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, కారుపాకుల వెంకట్రాములు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షింతలు అనే పేరుతో నీచ రాజకీయం చేస్తున్నది కాంగ్రెస్

**– కేంద్ర నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించింది**

**– బీజేపీని ఎవరైనా విమర్శిస్తే ఊరుకునేది లేదు**



పెబ్బేరు, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): బీజేపీని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి వారైనా సరే ఉరుకునేది లేదని పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు హెచ్చరించారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ ప్రజలకు అక్షింతలు కాదు ఉచిత విద్య వైద్యం అందించండని కొందరు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. అక్షింతలు అనే పేరుతో నీచ రాజకీయం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. అయోధ్య రామాలయాన్ని కట్టింది బీజేపీ కాదని, రామ జన్మ భూమి ట్రస్ట్ అని స్పష్టతనిచ్చారు. దేశంలో మతతత్వ రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని, రానున్న రోజుల్లో దేశంలో 400 ఎంపీ స్థానాల్లో మరోసారి విజయఢంకా మోగించేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో విద్య, వైద్యంను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. మన ఊరు మన బడి పథకానికి కేంద్రం నుంచే నిధులు వస్తున్నాయని, ఆ నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు, తదితర వాటికి మళ్లించి నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆ నిధులను దుర్వినియోగం చేయకుండా విద్యకే ఖర్చు చేయాలని అన్నారు. అదేవిధంగా గృహ జ్యోతి పథకంలోనూ లొసుగులు పెట్టి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. 2022–23లో 200 యూనిట్ల లోపు వాడిన వారికే ఉచిత కరెంటు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సమంజసం కాదన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ బండారం అంతా బయటపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వేమారెడ్డి, క్రాంతి, వేణు, దిలిప్ కుమార్ రెడ్డి, గోవర్దన్, రామకృష్ణ, రాకేష్ గౌడ్, పాల్గొన్నారు.

# యాదాద్రిలో శ్రీ స్వామి వారికి లక్ష పుష్పార్చన



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో మంగళవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామివారికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో ప్రధానాలయంలోని ఆలయ ముఖమండపంలో శ్రీ స్వామి అమ్మవార్లకు మంత్రోచ్చారణలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అధికారి సురేందర్ రెడ్డి, ఇతర ఆలయ అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# కురుమ సంఘం కమిటీ ఎన్నిక



రాజాపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, సోమరం గ్రామ కురుమ కుల సంఘం అధ్యక్షుల కమిటీ ఏర్పాటు మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బండ లింగయ్య, ఉపాధ్యక్షులుగా జూకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిన్నం బాలరాజు, యువజన విభాగం అధ్యక్షులు చిన్నం స్వామి, కుల సంఘ నాయకులు, కుల సభ్యులు, మండల కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సన్న (గీగా ఫౌండేషన్) భీమా నమోదు కార్యక్రమం



రాజాపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద మంగళవారం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు గీగా ఫౌండేషన్ నర్సన్న బీమా పథకం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ కూడాలి వద్ద ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పట్టణంలోని, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు నరసన్న భీమా పథకం గురించి వివరిస్తూ ప్రయోజనాలను తెలియజేస్తూ బీమా పథకం నమోదు చేయించారు. మండల పార్టీ బిజెపి అధ్యక్షులు కాయితీ బాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, జడల శేఖర్, కొన్ని విజయ్, బీరప్ప, నాగరాజు, శంకర్, సంతోష్, కిష్టయ్య, చింతం వేణు కుమార్, తదితరులున్నారు.

# పట్టు రైతుకు ప్రోత్సాహకమేదీ?



చిత్తూరు: జిల్లాలోని భూములు మల్బరీ తోటల సాగుకు అనుకూలం. జిల్లాలో సుమారు 32 వేల ఎకరాల్లో పట్టు సాగు విస్తరించిందని పట్టు పరిశ్రమ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఏ పంటలో పొందలేనంత ఆదాయాన్ని పట్టుసాగులో సాధిస్తూ లాభాలు పొందుతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టు రైతులకు ప్రోత్సాహక పథకాల అమలు ఊసేలేదు. దీంతో నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తి పొందలేక ఆర్థికంగా నష్టపోతున్నామని పట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంత మండలాల్లో మల్బరీ సాగు విస్తారంగా సాగవుతోంది. వి.కోట, కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, పలమనేరు, బైరెడ్డిపల్లె, పెద్దపంజాణి తదితర మండలాల్లో పట్టు రైతులు అధికంగా ఉన్నారు. కుటుంబ పోషణకు ప్రధాన ఆర్థిక వనరుగా మారింది. జిల్లాలో సుమారు 26 వేల మంది రైతులు పట్టు సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పట్టు పురుగుల పెంపకంలోనూ విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. మల్బరీ ఆకు కత్తిరింపు నుంచి పురుగుల పెంపకం, గూళ్ల ఉత్పత్తి వరకు యాంత్రీకరణ పద్ధతుల విస్తరణకు గతంలో యాంత్రీకరణ పథకం కింద రాయితీపై బ్రష్‌కట్టర్, సిగ్నేసర్, ప్లాస్టిక్ నేత్రికలతో పాటు పలు యంత్ర పరికరాలు, వ్యాధి నిరోధక మందులు, వేపపిండి అందజేసేవారు. గతంలో ఏటా యాంత్రీకరణ పథకానికి సుమారు రూ. 2 కోట్లు మంజూరయ్యేది.

# యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్ మరియు లోగో ఆవిష్కరణ

**– చేసిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్ మరియు లోగోను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవలను నిత్యం తను మీడియాలో ప్రత్యక్షంగా చూస్తున్నానని, యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం అని అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి చాలామందికి రక్తదానంతో పాటు పేద విద్యార్థులకు చదువుకు అండగా నిలిచామని ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి యువశక్తి ఫౌండేషన్కు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే, మేఘరెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, స్టేట్ ప్రధానకార్యదర్శి వగ్గం ప్రేమ్,స్టేట్ ప్రెసిడెంట్ గోబ్బురు నవీన్, ఫౌండేషన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, గణేష్, శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చందు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్మిక చట్టాలు చేయాలనే ఆలోచనను

## కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి



పాలకవీడు, జనవరి 06(తీన్మార్ న్యూస్): ఈనెల 16న జరిగేటువంటి జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని పాలకవీడు మండలంలోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ లో సమ్మెకు సంబంధించిన నోటీసును సీనియర్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు కి సిఐటి జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ ముసుం నరసింహ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను తీసుకురావాలని ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాసే విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు స్కీం వర్కర్లు ఆశాలు అంగన్వాడీలు వి ఏఓ లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ముషం నరసింహ, నన్నెపంగా రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరుకు ముప్పై పడకల ఆసుపత్రి తీసుకొస్తా

**– చౌడేశ్వరి జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి**

**– రోడ్డు వెడల్పు బాధితులందరికీ న్యాయం జరుగుతుంది**

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): ఈనెల 11,12వ తేదీల్లో పెబ్బేరు పట్టణంలో జరిగే చౌడేశ్వరి జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం వనపర్తి స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఈ దానయ్య, లతోపాటు పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో పట్టణంలో పర్యటించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తా నుంచి పిజెపి సెంటర్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, జూనియర్ కాలేజ్ దారిని సిసి రోడ్డు చేయాలని, రోడ్డు వైండింగ్లో ఇళ్లను కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించాలని, కొందరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని జరిపించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని రోడ్డు వెడల్పులో వ్యాపార సముదాయాలను ఇండ్లను కోల్పోయిన వారిని గుర్తించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాధితులకు సరైన న్యాయం చేస్తామని ఆయన సూచించారు. చౌడేశ్వరి జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పెబ్బేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండును మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో సిసి నిర్మాణం బస్టాండ్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించిన ఆయన జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక ఏర్పాట్ల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల స్టాఫ్ నర్సులుగా నియమితులైన వారిని సన్మానించారు. కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సైతం ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను విమర్శిస్తే పెద్దోడివి కావు

**– ముందుగా 6 గ్యారంటీలు అమలు చేయి**

**– మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు**



రాజాపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): ప్రాణాలొడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ ఏర్పాటులో ఎంతో విజయం సాధించిన పెద్దమనిషి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడడం అవివేకమని వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ లు అన్నారు. మంగళవారం రాజపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

మరో మారు ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఎన్నికల ముందు హామీలు నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్లాలని, ప్రజలను ప్రక్కతోవ పట్టించే విధానాలు మానుకోవాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రఘునాథపురం కటకం స్వామి, గోపగాని యాదగిరి గౌడ్, తదితరులు ఉన్నారు.

# నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50

## పడకల ఆసుపత్రిగా మార్చాలి

**– నేరేడుచర్ల, గరిడేపల్లి ,పాలకీడు, ప్రజలకు వైద్య సేవలు అందించాలి”**



నేరేడుచర్ల, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డి నాడు నియోజకవర్గంలోని హాస్పటల్ సమీక్ష చేయనున్న సందర్భంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాలకు వైద్య సేవలు అందిస్తున్నా నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా మార్చి వైద్య సేవలను మెరుగుపరచాలని హుజూర్నగర్, మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లు 20 కిలోమీటర్ల దూరం ఉన్నందున, ప్రైవేట్ ఆస్పత్రిలో బిల్లుల మోతలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులు మెరుగైన వైద్యం కోసం నేరేడుచర్ల ఆస్పత్రిని 50 పడకల ఆసుపత్రిగా మెరుగుపరిచి పెంచికల్ దిన్నా, కల్మలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్స్ పోస్టును మంజూరు చేయాలని, పాలకీడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు .

# విజ్ఞాన దర్శిని అధ్వర్యంలో విజ్ఞాన యానం సదస్సు ఏర్పాటు



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో విజ్ఞాన యానం అనే పేరుతో నల్గొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు చర్లపలి లో టీఎస్ దబ్ల్యుఅర్డిసి నల్గొండ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి. రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో సైన్స్ ఎంత అభివృద్ధి చెందుతుందో అంతే స్థాయిలో ప్రజలలో మూఢనమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. ఈ మూఢనమ్మకాలు కేవలం మనలాంటి మధ్యతరగతి కుటుంబాలలో మాత్రమే ఉండటం ఆలోచించాల్సిన అంశం ఈ దయ్యాలు భూతాలు కూడా పేదలకే పడతాయి తప్ప డబ్బున్న వారికి పట్టవు. మూఢనమ్మకాల ప్రభావం మహిళలపై అధికంగా ఉంది వాటిని నిర్మూలించడమే విజ్ఞాన దర్శని ప్రధాన లక్ష్యం ఆ దిశగానే నేడు విజ్ఞాన దర్శని అడుగులు వేస్తుంది. ఫిబ్రవరి సైన్స్ రంగానికి చాలా ప్రాముఖ్యత కలిగిన నెల ఈ నెలలోనే జాతియ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28న ఉంది. సృష్టి సిద్ధాంతం రాజ్యమేలుతున్న కాలంలో జీవపరిణామాన్ని ప్రతిపాదించిన డార్విన్ జన్మించిన నెల, భూకేంద్ర సిద్దంతాం అందరూ నమ్ముతున్న కాలంలో సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని చెప్పిన కోపర్నికస్ జన్మించిన నెల, ఆ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి, ప్రయోగాత్మకంగా అనేక ప్రతిపాదనల నిగ్గు తేల్చిన గెలీలియో గెలిలి జన్మినించిన నెల, లక్షల సంవత్సరాలు చీకట్లో మగ్గిన మానవాళికి బల్బ్ కనిపెట్టి వెలుగులు అందించిన ఎడిసన్ జన్మించిన నెల, రసాయనిక విజ్ఞానికి మూలమైన పిరియాడిక్ టేబుల్ రూపకర్త డిమిత్రివ్ మెండలీవ్ జన్మించిన నెల, దేశంలో సైన్స్ అభివృద్ధికి కృషి చెసిన శాంతిస్వరూప్ భట్నాగర్ జన్మించిన నెల, అన్నింటికి మించి సత్యాన్వేషణ కోసం మతోన్మాదుల చేతుల్లో ఆహూతైన బ్రూనో అమరత్వం చెందిన నెల, భారత దేశానికి భారతీయుడిగా ఎకైక నోబెల్ బహుమతి తెచ్చిపెట్టిన రామన్ ఎఫెక్ట్ ను సి.వి.రామన్ ప్రకటించిన నెల, అందుకే విజ్ఞానదర్శిని ఈ నెల ను సైన్స్ మాసోత్సవంగా సెలబ్రేట్ చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నది.దేశంలో సైన్స్ ను, సైంటిఫిక్ టెంపర్ ను దెబ్బతీస్తున్న పాలకులు రాజ్యమేలుతున్న తరుణంలో వైజ్ఞానిక ధృక్పథాన్ని ప్రచారం చేయడమే ఈ 'Sciencevoyage' “విజ్ఞానయానం” లక్ష్యం. అని అన్నారు. ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన దేశాల జభితలలో మన దేశం 2 వ చోటు దకించుకోబోతుంది అయితే ఇంత జనాభా ఉన్న మన దేశానికి సైన్స్ రంగంలో భారత దేశానికి తెచ్చిన నోబెల్ ప్రైజ్ ఒక్కటి మాత్రమే ఉండటం చాలా బాధాకరం అని అందులోకుడ స్వాతంత్ర్యం తరువాత కుడా రాకపోవడం గమనార్హం అన్నారు. ప్రపంచం మొత్తం అభివృద్ధి వైపు ప్రయనిస్తుంటే మనం మాత్రం మూఢ నమ్మకల వైపు వెళ్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గన్ శ్యామ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమజ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,సైన్స్ టీచర్స్ మిర్యాల దామోదర్, సిహెచ్ ప్రకాష్, ఆంజనేయులు విజ్ఞాన దర్శిని బృందం శోభారాణి,మొహమ్మద్ అలీ,మహేష్,యువరాణి,తదితరులు పాల్గొన్నారు.



# భట్టి విక్రమార్కను కలిసిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్

## సీనియర్ నాయకులు ఈ చంద్ర శేఖర్ గౌడ్

**– భువనగిరి పార్లమెంట్ టికెట్ తనకే ఇవ్వాలని వినతి**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టికెట్టు తనకు ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ)రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మధుయాష్కిగౌడ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తదితరులను కలిసి వినతులు సమర్పించారు. శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సీటు ఆశించినా కొన్ని అనివార్య కారణాల వల్ల తనకు టికెట్ రాలేదని, ఇప్పుడు భువనగిరి పార్లమెంటు స్థానాన్ని తనకు ఇస్తే ఎంపిగా గెలిచి సోనియా గాంధీకి గిఫ్టుగా ఇస్తానని ఆయన బట్టి విక్రమార్క కు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం బట్టి స్పందిస్తూ తాను ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో చర్చించి జాతీయస్థాయి నాయకులకు తెలియపరచి సీటును కేటాయించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని శేఖర్ గౌడ్ కు సూచించారు. ఈ సందర్భంగా ఈసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తాను ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీకి వెన్నంటి ఉంటూ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేసుకుంటూ వస్తున్నాను అని తన సేవలను గుర్తించి భువనగిరి పార్లమెంట్ ఎంపి టికెట్టు ఇవ్వాలని మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమార్కను కలిసి కోరానని ఆయన తెలియజేశారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఎక్కువ శాతం బిసిలు ఉన్నారని తాను వారి పట్ల సానుకూలంగా ఉండి వారితో కలివిడిగా ఉన్నానని తనకు టికెట్ ఇస్తే బిసిలు ఐక్యతగా తనకు ఓట్లు వేసి తనని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

# స్లాట్ బుకింగ్ పేర్లతో దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేయొద్దు

**– కాళ్ళ జంగయ్య**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంగల్ పల్లి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న 5 సంవత్సరాల నుండీ మంచానికే పరిమితమైన ఎదుల రాదమ్మ 30 సంవత్సరాలు భర్త రాజిరెడ్డి ఇద్దరు కుమారులు ఈమెకు 2018 లో రొడ్డు ప్రమాదం వలన లక్షలు పెట్టి దవాఖానాల చుట్టు తిరిగి తిరిగిన పలితం లేకుండా పోయింది. ఇక రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వీరిది. కనీసం పించన్ అయిన వస్తుందేమే అని వనస్థలిపురం ఏరియా హాస్పిటల్, ఎర్రగడ్డ హాస్పిటల్ తిరిగిన అక్కడ వెళ్ళు ఇక్కడ వెళ్ళు అని అధికారులు కాలయాపన చేశారు. కాని సదరం సర్టిపికేట్ మాత్రం ఇవ్వలేదు. చివరకు 2 నెలల నుండి మీ సేవలో స్లాట్ అయిన బుక్ చేసుకొని వెల్దామంటే మీ సేవా వారు తప్పని సరిగ్గా క్యాండిడేట్ ఉండాలి వేలి ముద్ర తప్పని సరి అంటే ఈమేకు పూర్తిగా చేతులు పని చేయవు, కాళ్ళు పనిచేయవు ఇక సదరం సర్టిపికేట్ రావడం ఎప్పుడు, పించన్ తీసుకునుడు ఎప్పుడు మనిషి చనిపోయాక సదరం సర్టిపికేట్ ఇస్తారా? అని విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజు కలెక్టర్ కి కలిసి మంచానికే పరిమితమైన దివ్యాంగులకు ఇంటి వద్దనే సర్టిపికేట్ ఇవ్వాలని కోరారు. ఈ స్లాట్ బుకింగ్ ల వలన నిజమైన దివ్యాంగులకు న్యాయం జరగటం లేదు 5 సంవత్సరాల నుండి సదరం సర్టిపికేట్ ఇవ్వలేదంటే సిగ్గుచేటు అని ఇలాంటి వారు రాష్టంలో చాల మంది ఉన్నారు. కనుక తక్షనమే ఇలాంటి వారికి స్లాట్లతో పని లేకుండా వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్ళి డాక్టర్లు సర్టిపికేట్స్ ఇవ్వాలని జీవోలో ఉన్నా అధికారుల నిర్లక్ష్యమ్ వలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంది. నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని 5 సంరాల నుండి మంచానికే పరిమితమైన ఎదుల రాదమ్మకు 5సం రాల నుండి ఆసరా పించన్ కోల్పోయింది కాబట్టి అప్పటి నుండి ఇప్పటి వరకు పించను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము లేదంటే ఆమెతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చాంబర్ ముందు వచ్చే సోమవారం ప్రజావాణిలో మా ఆవేదనతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకులు గువ్వల యాదయ్య, మద్దెల బాలరాజు, మున్సిపల్ అధ్యక్షులు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దగ్ధం అహంకార పూరిత చర్య



రాజాపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం కాంగ్రెస్ పార్టీ అహంకార పూరిత చర్య అని, ధైర్యం ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రాజాపేట లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందు ముందు రోజుల్లో కాంగ్రెస్ నాయకులు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదు అన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, సిరిపంగ మహేష్, గజ్జల రాజు, గౌటే సాయికుమార్, ఇంజ ప్రశాంత్, బాలరాజు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

**– బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు**

**– దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ హెచ్చరికలు**

రాజాపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు పట్ల రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించి మంగళవారం మండల కేంద్రమైన రాజాపేట లోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, టిఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నినాదాలు చేశారు. అనంతరం దిష్టిబొమ్మ దహనం చేసి మీడియా సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందేందుకు, క్యాడర్ కాపాడుకునేందుకు ఇలాంటి చౌకబారు





విధానాలను బాల్క సుమన్ ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలని ఇతవు పలికారు. ఎంపీ టికెట్ కోసం ఎమ్మెల్యేగా ఓడిపోయిన బాల్క సుమన్ కెసిఆర్ మెప్పు పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మహిళా మండల శాఖ అధ్యక్షురాలు నాగారం రేణుక, నమిల కేదారి, పోలోజు విజయలక్ష్మి, సంధిల బాలరాజు, లక్ష్మీ బాయి, కొక్కొండ సిద్దులు, చల్లూరు సుధాకర్, బాల నరసయ్య, కాల్వపల్లి పాండు, సింగారం అత్తవెల్లి శ్రీకాంత్, ఫిషర్ సొసైటీ మండల అధ్యక్షులు రేపాక తిరుపతి, ఏమ్మా బీరప్ప, పుట్టపర్తిని భద్రయ్య, పెద్దోళ్ల ప్రభాకర్, కాకి రెడ్డి రమేష్, పోచయ్య, యాకుబ్ రెడ్డి, బూరుగుపల్లి మాజీ ఉపసర్పంచి వెంకటేశం, రంగ పాండు, నరిశెట్టి కనకయ్య, రామ్ గళ్ళ శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ "బీర్ల"అధికారులతో రివ్యూ సమావేశం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): యాదాద్రి ఆలయం అభివృద్ధి లో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను మరికొద్ది రోజుల్లో కొండపైకి అనుమతించడం కోసం ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. యాదాద్రి కొండపైన కొబ్బరికోయలు కొట్టడం కోసం స్థలం, డార్మెంటరీ ఆల్ నిర్మాణం కోసం,ప్రజలు నీటి సదుపాయం కల్పించాలని, భక్తుల సౌకర్యార్థం మూత్రశాలల ఏర్పాటు చేయాలని సమిక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ నెలలోనే ఆటోలు కొండపైకి అనుమతించాలని నిర్ణయించుకున్నారు. అందుకు గాను కోన్ని ఖండిషన్స్ తో సజావుగా ఆటోలు నడపాలని కృషి చేస్తున్నారు. మొదటి ఘాట్ రోడ్డులో ఆటోలు అనుమంతించాలని, ఆటోలో కేవలం డ్రైవర్ తో పాటు ముగ్గురు మాత్రమే ప్రయాణం చేయాలని నిర్ణయించి, పాత బస్టాండ్ నుండి



కొండ పైకి ఒకే రెటు నియమించాలని, ఆటోలు కొండపైకి రావాలి అంటే వారికి లసైన్సు, ఆటోకి ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ఉండాలని సూచిస్తూ ఇవేవీ లేకుంటే కొండ పైకి ఆటోలకు అనుమతి ఉండదని ఇలా పలు విషయాలు సమీక్ష సమావేశంలో మాట్లాడరు.

# యాదాద్రి కొండ వర్తక సంఘం అధ్యక్షునిగా గడ్డమీది మాధవులు

**– ఏకగ్రీవం ఎన్నిక....పలువురు సన్మానం**

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట పట్టణంలో కొండ పైన వర్తక సంఘం సర్వ సభ సమావేశం మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండపైన వర్తక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండపైన వర్తక సంఘం నూతన కమిటీగౌరవ అధ్యక్షులుగా కొన్నే రమేష్అధ్యక్షులుగా గడ్డమీది మాధవులు, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు, ఉపాధ్యక్షులు కీసర బాలరాజ్, వడ్లోజు వెంకటేష్, గుజ్జ శ్రీను, కోశాధికారిగా గుండ్లపల్లి నరసింహ, సహాయ కార్యదర్శిలు గడ్డమీది రాజు, కన్నాయి సుగుణమ్మ, కార్యవర్గ సభ్యులు కల్వకుంట్ల శేఖర్, సిహెచ్ సంతోష్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, జెల్లా భానుచందర్, పబ్బ రామకృష్ణ, బెజగం శివకుమార్, సిల్వేరు కిషోర్, యేలకంటి మోహన్, బైరగాని ప్రవీణ్, గడ్డమీది దామోదర్, గొర్ల నవీన్ కుమార్, ఇందిరా, గౌరవ సలహాదారులు తడ్క వెంకటేష్, కైరంకొండ నవీన్, పై సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గడ్డమీది మాధవులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు నుండి కొండపైన వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాము. కొండపైకి చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది




జరగకుండా, దేవస్థానంకు ఆటంకం కలిగించకుండా వ్యాపారం కొనసాగిస్తున్నామని, ఆలయ అభివృద్ధిలో సహకరిస్తూ ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్నామన్నారు. కొండపైన వర్ధక సంఘం వ్యాపారస్తుల సమస్యలను త్వరగా పరిష్కరించి సంఘముకు ముందుండి నడిపిస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యేను కలసిన రజక సంఘం నాయకులు

రామన్నపేట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): నకిరేకల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేముల వీరేశం రజక సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డుపెల్లి లింగయ్య, రామన్నపేట రజక సంఘం నుండి అక్కెనపల్లి పెద్ద లింగయ్య, దామెర నరసింహ, మాంద్ర మల్లయ్య, ధామెర అంజయ్య, కల్లూరి నరసింహ, నామనది అంజయ్య, దావనూరి విజయ్, దావనూరి రాజు, దావనూరి శ్రీనివాస్, ధావనూరి మీనయ్య, మాంద్ర యాదయ్య, మాంద్ర నరేష్, దావనూరీ నరేష్, గోలి మధు, అక్కెనపల్లి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నాయకులు మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు

**– ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06(తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వాక్యాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఖండించారు. మంగళవారం యాదగిరిగుట్ట లోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు. ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికే నాగార్జున సాగర్ వద్ద గొడవ సృష్టించారని



ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అన్నారు.

# పత్తి రైతుల ఆందోళన

ఆదిలాబాద్: సీసీఐ, వ్యాపారులు పత్తి కొనుగోళ్లు చేయకపోవడంతో కొన్ని గంటలపాటు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ స్తంభించింది. జిన్నింగ్ మిల్లుల్లో స్థలం లేకపోవడంతో తాము పత్తి కొనలేమంటూ వారు చేతులెత్తారు. దీనిపై రైతులకు ఏ సమాచారం లేకపోవడంతో మార్కెట్‌కు పెద్ద ఎత్తున రైతులు పత్తి బండ్లతో వచ్చారు. ఉదయం కొద్దిమంది నుంచి పత్తి కొనుగోలు చేసి, ఆపై నిలిపివేశారు. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ట్రాన్స్‌పోర్టర్లు, వ్యాపారులతో అధికారులు సమావేశమై సయోధ్య కుదర్చడంతో మధ్యాహ్నం నుంచి తిరిగి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఆదిలాబాద్‌లో ఇప్పటివరకు వ్యాపారులు 3 లక్షల క్వింటాళ్లకు పైగా, సీసీఐ 8 లక్షల క్వింటాల పత్తిని కొనుగోలు చేసింది. జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని బేళ్లుగా మార్చి భారీ వాహనాల ద్వారా తమిళనాడుకు తరలిస్తారు. అయితే ఆదిలాబాద్‌లో నాలుగు రోజులుగా ట్రాన్స్‌పోర్టర్లు పత్తి బేళ్లు లిఫ్ట్ చేయడం లేదని సీసీఐ, వ్యాపారులు ఆరోపిస్తున్నారు. నూతన రవాణా చట్టాన్ని నిరసిస్తూ సమ్మెలో భాగంగా తాము ట్రాన్స్‌పోర్ట్ చేయడం లేదని అసోసియేషన్ నేతలు చెబుతున్నారు. దీంతో జిన్నింగ్ మిల్లుల్లో పెద్ద ఎత్తున నిల్వలు



పేరుకపోయాయి. ఈ పరిస్థితుల్లో పత్తి కొ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ట్రాన్స్‌పోర్టర్లు, వ్యాపారులను చర్చలకు పిలిచారు. రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. దీంతో మధ్యాహ్నం నుంచి పత్తి కొ నుగోళ్లు ప్రారంభమయ్యాయి. అయితే ఈనెల 14 నుంచి 17 వరకు పత్తి కొనుగోళ్లు చేయమని సీసీఐ ప్రకటించింది. జిన్నింగ్ మిల్లుల్లో నిల్వలు పేరుకుపోవడంతోనే తాము కొనుగోలు చేయలేమని మార్కెటింగ్ అధికారులకు వారు స్పష్టం చేశారు. దీంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు.


# ఆధార్ అనుసంధానం ఉపసంహరించుకోవాలి



ఎదులాపురం: మోదీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ కూలీలకు ఆధార్ అనుసంధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ అనుబంధం) జిల్లా అ ధ్యక్ష, కార్యదర్శులు స్వామి, లంకా రాఘవులు డి మాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాయంలో ఏర్పా టు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మా ట్లాడారు. వామపక్షాల ఒత్తిడి కారణంగా 2005లో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతం అభివృద్ధి చెందిందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి లభించిందని, వలసలు తగ్గుముఖం పట్టాయన్నారు. రై తులు, కూలీలు, గ్రామీణ పేదలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. అయితే మోదీ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్లుగా ఉపాధి హా మీకి బడ్జెట్ తగ్గిస్తుండటమే కాకుండా, కొత్త నిబంధనలు తీసుకొస్తూ కూలీల సంఖ్య తగ్గించాలని, పథకాన్ని నీరుగార్చి, రద్దు చేయాలని కుట్రలు పన్నుతుందన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కా రం, పథకం పరిరక్షణ కోసం కలిసి వచ్చే సంఘాలతో ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉ న్నామన్నారు. ఇందులో సీఐటీయూ నాయకులు అ న్నమొల్ల కిరణ్, దర్శనాల మల్లేశ్, నాయకులు చిన్న న్న, ఐద్వా నాయకురాలు మంజుల, శకుంతల, గిరి జన సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, ఎస్ఎ ఫ్ఐ జిల్లా కార్యదర్శి సక్కు, రైతు సంఘం నాయకులు దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

# బూడిదవుతున్న బొగ్గు

పాల్వంచ : కేటీపీఎస్ కోల్ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలపై అధికారుల పర్యవేక్షణ కరువవుతోంది. యార్డుల్లో నిల్వ ఉన్న బొగ్గు నిత్యం అగ్నికి ఆహుతి అవుతుండడంతో జెన్‌కో సంస్థకు తీరని నష్టం వాటిల్లుతోంది. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించాల్సిన బొగ్గు స్టాకర్ ఏరియాలో అనుకోని విధంగా మంటలకు గురై బూడిద పాలు అవుతోంది. దీంతో బొగ్గు నిల్వలపై ప్రభావం పడుతోంది. బొగ్గు వృథా కావడమే కాక, అక్కడ ఇతర విభాగాల్లో పనిచేసే సిబ్బంది సైతం అధిక కాలుష్యానికి గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా కోల్ ప్లాంట్ అధికారులు, ఫైర్, సెఫ్టీ విభాగాల అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేటీపీఎస్ 5, 6, 7 దశల కర్మాగారాల్లో 1,800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావడంతో బొగ్గు, నీటితో ఉత్పత్తిని జనరేట్ చేస్తుంటారు. సింగరేణి నుంచి రైల్వే వ్యాగన్‌ల ద్వారా నిత్యం కేటీపీఎస్ స్టాకర్ ఏరియా కోల్‌యార్డ్‌ల్లో బొగ్గు దిగుమతి చేస్తుంటారు. ఇలా నిల్వ చేసిన బొగ్గు 5, 6 దశల కర్మాగారంలో ఇటీవల నిత్యం మంటలకు గురవూతు కాలి బూడిదవుతోంది. అక్కడ ప్రస్తుతం 1.60 లక్షల టన్నుల బొగ్గు నిల్వ ఉంది. బొగ్గును బంకర్ల ద్వారా పంపించి మండించి విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. బొగ్గు 4,500 కెలోరిసిస్ వ్యాల్యూతో ఉండటం, బంకర్లకు నెట్టే క్రమంలో ఫైర్ క్యాచ్ అయి మంటలు వ్యాపిస్తుంటాయి. లేదంటే అక్కడ ఎవరైనా నిప్పంటించినా ఇలా జరిగే ప్రమాదం ఉంటుంది. స్టాకర్ ఏరియాలో ఇలా భారీ ఎత్తున బొగ్గు నిల్వలు అగ్నికి ఆహుతి అవుతుండటం పరిపాటిగా మారింది. కోల్ స్టాకర్ ఏరియాలో బొగ్గు నిల్వలు నిత్యం



కాలుతుండడంతో ఆ ప్రాంతమంతా పొగ అలుముకుని విపరీతమైన కాలుష్యం వెలువడుతోంది. దీంతో ఆ ఏరియాలోని వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే కర్మాగారాల్లో పనిచేసే సిబ్బంది అనేక శ్వాసకోశ, ఇతర ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నా అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని సిబ్బంది వాపోతున్నారు. స్ప్రింక్లర్లతో నిత్యం నీళ్లు చల్లి మంటలను ఎప్పటికప్పుడు అదుపులోకి తీసుకురావాల్సి ఉండగా కోల్ ప్లాంట్, సెఫ్టీ, ఫైర్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. కార్మికులు సైతం సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో సమస్య ఉత్పన్నం అవుతూ జెన్‌కోకు రూ.కోట్లలో నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి పర్యవేక్షణ చేయాలని, బొగ్గు వృథా కాకుండా సంస్థ ప్రయోజనాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఆ దరఖాస్తులకు మోక్షం ఎప్పుడో?



మెదక్: కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన ఆరు గ్యారంటీల దరఖాస్తులను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. వాటితో పాటు అత్యధికంగా రేషన్ కార్డులు, ధరణి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందజేసింది. ఇతర సమస్యలు ఉన్నవారు మాత్రం తెల్లకాగితంపై రాసి ప్రజాపాలన కౌంటర్‌లో ఇవ్వాలని సూచించారు. జిల్లాలో వేలాది మంది ఆరు గ్యారంటీల దరఖాస్తుతో పాటు ఇతర సమస్యలను తెల్లకాగితంపై రాసి ఇచ్చారు. కానీ, అధికారులు మాత్రం ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం లేదు. దీంతో వాటికి మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజాపాలన సభల ద్వారా జిల్లా వ్యాప్తంగా 2,73,489 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో గ్యారంటీలకు సంబంధించి 2,23,357 వచ్చాయి. వాటిని యుద్ధ ప్రాతిపదికన ఆన్‌లైన్ చేస్తున్నారు. ఈనెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. మున్సిపల్, తహసిల్దార్, ఎంపీడీవో, జిల్లా గ్రామీణాభివృద్ధి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థతో పాటు ప్రైవేట్‌గా పనిచేస్తున్న మొత్తం 480 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు గ్యారంటీల దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే బాధ్యతలు అప్పగించారు. ఒక్కో ఆపరేటర్ 500 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కానీ, తెల్ల కాగితంపై రాసిచ్చిన దరఖాస్తులు మరో 50,032 రాగా వీటిని మాత్రం పక్కన పెట్టారు. ఇందులో రేషన్ కార్డుల దరఖాస్తులే అధికంగా వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

# తరుముకొస్తున్న గడువు

మెదక్:మెదక్ జిల్లాలో 2023 వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా 3.49 లక్షల ఎకరాల్లో వరిపంటను సాగు చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 3,63,278 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అన్నదాతల నుంచి కొనుగోలు చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)కోసం జిల్లాలోని 158 రైస్‌మిల్లులకు ఇచ్చారు. ఇందుకు సంబంధించి 2,47,683 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,95,211 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మరాడించి ఇచ్చారు. ఈ లెక్కన 52,472 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో అవకతవకలకు పాల్పడిన మూడు రైస్‌మిల్లులను సీజ్‌చేసిన సంబంధిత అధికార యంత్రాంగం సదరు మిల్లుల యజమానుల ఆస్తుల జప్తునకు నోటీస్‌లు ఇచ్చి కొన్నింటిని జప్తు చేసింది. 155 మిల్లర్లు మిగిలిన బియ్యం ఇవ్వాల్సి ఉంది. సీఎంఆర్ కోసం ధాన్యాన్ని రైతుల నుంచి తీసుకున్న కొందరు మిల్లుల యజమానులు ఆ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రస్తుతం ఆ మిల్లర్ల వద్ద ధాన్యం స్టాక్‌లేదని వినికిడి. ఈనెల 31 నాటికి వానాకాలం



ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని (సీఎంఆర్) ఎఫ్‌సీఐకి ఇవ్వాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవటంతోపాటు సదరు మిల్లులపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించటంతో అవకతవకలు పాల్పడిన మిల్లర్లు తర్జనభర్జన పడుతున్నారు.

## యథేచ్ఛగా చెరువు మట్టి అక్రమ రవాణా



హీరేహాళ్ మండలం మల్లికేతి చెరువు నుంచి కొన్ని రోజులుగా యథేచ్ఛగా మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రోజుకు 30 నుంచి 40 ట్రిప్పులు బళ్లారి, ఇతర ప్రాంతాల్లోని ఇటుకల బట్టీలకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ మట్టి రూ.3,000- రూ.4,000 వరకు ఇటుకల బట్టీ నిర్వాహకులకు విక్రయిస్తున్నారు. ఈ తతంగమంతా అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులు నడిపిస్తున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈ మనోజ్ దృష్టికి తీసుకెళ్లగా తవ్వకానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రమాదం చెంతన.. పెన్నానది వంతెన



పెనుకొండ :మూడు దశాబ్దాల క్రితం పెన్నానదిపై నిర్మించిన వంతెన ప్రస్తుతం ఇనుప చువ్వలు తేలి, రక్షణ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో కర్ణాటకలోని తుమకూరు, మంగళూరు, ధర్మస్థలం వెళ్లే వాహనాలు ఎక్కువగా ప్రయాణిస్తుంటాయి. రోజూ దాదాపు వెయ్యికిపైగా వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. గతేడాది నవంబరు 27న ఈ వంతెనపై ఇనుపచువ్వలు తప్పించే క్రమంలో మినీబస్సు అదుపుతప్పి రక్షణ వంతెనను ఢీకొంది. ఇనుప చువ్వలు టైర్లకు గుచ్చుకొని తరచూ వాహనాలు పంక్చరవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ డీఈ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం మడకశిర రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే వంతెనపై తారురోడ్డు వేయిస్తామన్నారు. రక్షణ స్తంభాలు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## ఎన్నికలొస్తున్నాయని మా సమస్యలు గుర్తొచ్చాయా?



కళ్యాణదుర్గం:ఇన్నేళ్లుగా కనిపించని మా సమస్యలు ఎన్నికల ముందు మీకు గుర్తొచ్చాయా? స్థానిక మంత్రి ఉషా ఇటు వైపు కన్నెత్తి చూసింది లేదు.. ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మేము గుర్తుకు వచ్చామా? అంటూ ప్రజాప్రతినిధుల తీరుపై శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 13 రోజులుగా వారు నీటి సరఫరాను బంద్ చేసి సమ్మె చేపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ తలారి రంగయ్య కార్మికులు వద్దకు చేరుకోగా.. పది రోజులకు పైగా సమ్మెలో ఉంటే ఇప్పుడు మీ కంటికి కనిపించామా అంటూ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు ఎంపీని నిలదీశారు. విషయం తెలుసుకొన్న గ్రామీణ నీటి విభాగం డీఈ అక్కడికి చేరుకొన్నారు. ఓ స్థాయిలో ఎంపీ, అధికారులతో కార్మికులు వాగ్వాదానికి దిగారు. ఎంపీ కార్మికులతో మాట్లాడుతూ.. పండగ పూట తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గతాన్ని వదిలేసి రెండు నెలల జీతాలు వేయిస్తానని, సమ్మె వీడి విధుల్లోకి రావాలన్నారు.

## కలశాలతో అంగన్‌వాడీల నిరసన

హిందూపురం : కనీస జీతం ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ లబ్ధి ఇవ్వాలనే డిమాండ్లతో కూడిన కలశాలను ప్రదర్శిస్తూ హిందూపురంలో అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో 32 సంఖ్యను ప్రదర్శించి నినాదాలు చేశారు. అనంతరం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణను జనవిజ్ఞాన వేదిక జోనల్ ప్రధాన కార్యదర్శి ఈటీ రామ్మూర్తి ప్రారంభించారు.

## ఆటోవాలాలను ఆదుకోవాలి

కాగజ్‌నగర్, : రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాలను ఆదుకోవాలని ఆ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.కాగజ్‌నగర్ పట్టణంలోని ఆటో ఓనర్స్, డ్రైవర్లు ఆటోల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీబస్ సౌకర్యం కల్పించడం వల్ల ఆటోలకు గిరాకీ కావడం లేదని, కిస్తీలు కట్టడం ఇబ్బంది అవుతుందని, కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆటో లోకల్ ఛార్జి రూ.50 నుంచి రూ. 60కు పెంచినట్లు స్పష్టం చేశారు. ఆటోల బంద్ నిర్వహించడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆటో ఓనర్స్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బొమ్మనహాళ్ వైకాపా ఎంపీపీపై సభ్యుల తిరుగుబాటు




బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ ఎంపీపీ యు.పద్మ తమకు వద్దంటూ పలువురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు తిరుగుబాటు జెండా ఎగురు వేశారు. ఎల్‌బీనగర్‌లోని ఎంపీటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి స్వగృహంలో ఆదివారం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు ముల్లంగి నాగమణి (ఉప్పరహాళ్), చిక్కణ్ణ (నేమకల్లు), కొత్తూరు తిమ్మప్ప (కొళగానహళ్లి), వెంకటస్వామి (శింగానహళ్లి), బసవరాజు (కురువళ్లి), హనుమేశ్ (బండూరు), బొమ్మనహాళ్, ఉద్దేహాళ్ ఎంపీటీసీ సభ్యులు శివశరణమ్మ, కల్పన భర్తలు యువరాజు స్వామి, కోటిరెడ్డి, గోవిందవాడ-1 ఎంపీటీసీ సభ్యురాలు మఠం ప్రమీల కుమారుడు, ఉంతకల్లు ఎంపీటీసీ సభ్యురాలు వనజాక్షి భర్త, నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీగా పద్మ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు దాటుతున్నా.. మండల పరిషత్తు నిధుల నుంచి తమ గ్రామాల్లో అబివృద్ధి పనులకు నిధులు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎంపీపీ భర్త చంద్రశేఖర్‌రెడ్డి పలు అక్రమాలకు పాల్పడటంతో వైకాపాకు చెడ్డపేరు వస్తుందని ఆరోపించారు. తక్షణమే ఎంపీపీ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి వైకాపా పరువు కాపాడాలని కోరారు. ఈ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా రాయదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డికి లేఖ రూపంలో విన్నవిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ముల్లంగి నారాయణ స్వామి, శిద్దరాంపురం సర్పంచి ఆంజనేయులు, ముల్లంగి భాస్కర్, దివాకర్, ఖాశీం పాల్గొన్నారు.

## విద్యుత్తు సెక్షన్ కార్యాలయాల్లో ఇన్‌ఛార్జుల పాలన



అనంతపురం :ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్, ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకొంటున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వారు చెబుతున్న మాటలకు పొంతన లేదు. అనంతపురం, శ్రీసత్యసాయి జల్లాల పరిధిలోని 82 విద్యుత్తు సెక్షన్ కార్యాలయాలున్నాయి. వీటిలో 40 సెక్షన్ కార్యాలయాలకు రెగ్యులర్ ఏఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్)లు లేకపోవటంతో ఉన్న ఏఈ, జూనియర్ ఇంజినీర్ (జేఈ)లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక్కో ఏఈ రెండు సెక్షన్లు పర్యవేక్షిస్తుండటంతో కార్యాలయాల్లో అందుబాటులో ఉండలేని పరిస్థితి నెలకొంది. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 2015, 2017లో ఇంజినీర్ల భర్తీకి ఎస్పీడీసీఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. 54 మందిని నియమించారు. అప్పటి నుంచి ఏఈల నోటిఫికేషన్ ఇవ్వక పోవటంతో భర్తీ ప్రక్రియ చేపట్టలేదు. అనంతపురం నగరంలో ఆరు సెక్షన్‌లుండగా మూడింటికి రెగ్యులర్ ఏఈలు లేరంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యుత్తు సరఫరాలో సమస్యలు, విద్యుత్తు బిల్లుల్లో హెచ్చుతగ్గులు, నూతన సర్వీసులకు దరఖాస్తులు వంటి తదితర సమస్యలపై రోజూ వినియోగదారులు పెద్దఎత్తున కార్యాలయాలకు వస్తుంటారు. వీరందరూ తమ సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన సమయంలో ఏఈలు అందుబాటులో ఉండటం లేదు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు వివరాలు తెలిపి వెనక్కి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపాటి పని కోసం కూడా నాలుగైదుసార్లు కార్యాలయాలకు రావాల్సిన దయనీయ పరిస్థితి ఉంది. ఏఈలపైనా ఒత్తిడి: నిబంధనల ప్రకారం డివిజన్, సబ్‌డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో జేఈలు ఉంటారు. కానీ, ఏఈల కొరత ఉండటంతో కొన్ని డివిజన్, సబ్‌డివిజన్, ఏఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న జేఈలను ఖాళీలకు అనుగుణంగా సెక్షన్ కార్యాలయాలకు ఇన్‌ఛార్జులుగా నియమించారు. ఈ క్రమంలో జేఈలు లేకపోవటంతో అధికారులపైనా ఒత్తిడి పెరుగుతోంది. అన్ని పనులు తామే చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. కొన్ని కార్యాలయాల్లో సొంత డబ్బులు వేతనంగా ఇచ్చి ప్రైవేట్ వ్యక్తిని ఏర్పాటు చేసుకుని పనిచేయించుకుంటున్నారు. రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అధికారుల టెలికాన్ఫరెన్సులుంటాయని, ఈ క్రమంలో సెక్షన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు విధులను కేటాయించేందుకే సమయం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తుశాఖలో ఏఈల కొరత వాస్తవమే. వినియోగదారులు, రైతులకు ఇబ్బంది లేకుండా ఏఈలు లేని ప్రతి సెక్షన్‌కు ఇన్‌ఛార్జులను నియమించాం. ఉద్యోగాల భర్తీ మా పరిధిలోని ఉన్నవారితోనే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ఏఈలను కేటాయించాలని ఉన్నతాధికారులను పలుమార్లు కోరాము.

## పాలకుల నిర్లక్ష్యం.. పనులకు లభించని మోక్షం



తాడిపత్రి:తాడిపత్రి ఆదర్శ పురపాలికలో అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఫలితంగా ప్రజలు అవస్థలు ఎదుర్కొవాల్సి వస్తోంది. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరయ్యే పనులను మాత్రమే అధికార పార్టీ గుత్తేదారులు చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ముందుకు రాకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయి.తాడిపత్రి శివారు కాలనీలు, స్లమ్ ఏరియాలలో మౌలిక వసతులు కల్పించేందుకు గత ఏడాది 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.3 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటితో భగత్‌సింగ్‌నగర్, టైలర్స్ కాలనీ, సీపీఐ కాలనీ, జయనగర్ కాలనీల్లో తాగునీటి పైపులైను, సీసీ దారులు, అంతర్గత మురుగునీటి పనుల కోసం 19 పనులు చేపట్టేందుకు గతేడాది మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచారు. అయితే 15వ ఆర్థిక సంఘం నుంచి బిల్లులు త్వరితగతిన కావని గుత్తేదారులు ముందుకు రావడం లేదు. అప్పులు తెచ్చి తాము పనులు చేయలేమంటూ టెండర్ వేయడం లేదు. వెరసి కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. తాడిపత్రి పురపాలికలో గత ఏడాది సుమారు రూ.2 కోట్ల సాధారణ నిధులకు సంబంధించి పనులు జరిగాయి. వీటిలో ప్రధానంగా రూ.24 లక్షలతో ఎస్టీపీల వద్ద ప్రధాన భూగర్భ మురుగునీటి పైపులు మార్చడం, శ్రీరాములపేటలో మురుగు కాలువ నిర్మాణం, పలు కాలనీల్లో తాగునీటి పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైపులకు మరమ్మతులు చేశారు. సాధారణ నిధులకు సంబంధించి బిల్లులు త్వరగా మంజూరవుతాయని అధికార పార్టీకి చెందిన గుత్తేదారులు ఆ పనులు మాత్రమే చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులను అలాగే వదిలేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి టెండర్ల ద్వారా గుత్తేదారులతో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండే పనులకు సంబంధించి గుత్తేదారులందరికీ అవకాశం కల్పిస్తున్నాం. మురుగు కాలువలు, సీసీదారులు ఏర్పాటు చేయిస్తాం. తాగునీరు అందేలా చూస్తాం.

## పాత బిల్లుల దస్త్రాలకు రెక్కలు!



కమలానగర్, : ఎన్నికల వేళ ఓ ఇద్దరు యువ ఐఏఎస్‌ల నియామకంపై జిల్లాలో వాడివేడి చర్చకు తెరలేచింది. వారి చేరికపై సందిగ్ధం నెలకొంది. మూడు రోజుల క్రితమే జిల్లా కేంద్రానికి వచ్చినా నిర్దేశిత విధుల్లో చేరకపోవడంపై దుమారం రేగుతోంది. అధికార వైకాపా ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి వారి చేరికకు ఓ అధికారి మోకాలడ్డు పెట్టినట్లు విస్తృత ప్రచారం సాగుతోంది. ఖాళీగా ఉన్న ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈఓగా యువ ఐఏఎస్ నిదియాదేవిని, మరొక యువ ఐఏఎస్ మేఘాస్వరూప్‌ను అనంత నగర పాలక సంస్థ కమిషనర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీ రాత్రే వెలువడినా 11న వెలుగులోకి వచ్చాయి. ఇదే రోజు సాయంత్రం వారిద్దరూ అనంత నగరానికి చేరుకుని, మర్యాదపూర్వకంగా కలెక్టర్ గౌతమిని కలిశారు. 12న విధుల్లో చేరుతారని ఆయా శాఖల అధికారులు తగిన దస్త్రాలను కూడా సిద్ధం చేశారు. జేసీ కేతన్‌గార్గ్ ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో 40కి పైగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈయన వెంట జడ్పీ సీఈఓగా నియమితులైన నిదియాదేవి సైతం వెళ్లారు. జడ్పీ సీఈఓగానే ఆమె పేరును జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు పేర్కొన్నారు. కానీ విధుల్లో మాత్రం చేరలేదు. అటు నగర కమిషనర్‌గా స్వరూప్ కూడా బాధ్యతలు తీసుకోలేదు. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి సీఈఓగా జేసీ కేతన్‌గార్గ్ వ్యవహరిస్తున్నారు. కొత్త సీఈఓ నియామకం కావడంతో పాత బిల్లుల వ్యవహారం తెరపైకి వచ్చింది. పాత అధికారులతోనే సంతకాలు చేయించుకోవాలన్న ఉద్దేశంతో గుత్తేదారులు అధికార వైకాపా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బిల్లుల బాగోతం చర్చకు తెరలేచింది. ఆగమేఘాలపై రూ.కోట్లల్లో బిల్లుల దస్త్రాలు సంబంధిత అధికారులకు చేరడంపై ఈ ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు.. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడిన జడ్పీ సర్వసభ్య సమావేశం ఈనెల 17న ఏర్పాటు చేశారు. కొత్త సీఈఓ సారథ్యంలో కాకుండా.. పాత సీఈఓ ఆధ్వర్యంలో జరపాలన్న ఉద్దేశంతో ఆ ఐఏఎస్ చేరికను వాయిదా వేశారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇక కొత్త నగర కమిషనర్ చేరికపై కూడా అదే స్వరం వినిపిస్తోంది. ఇక్కడ కూడా రూ.కోట్లల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయి.

## అంగన్‌వాడీల ఉద్యమాన్ని మేమే నడిపిస్తాం:సీపీఐ



కమలానగర్, : 'చిన్నారులను కన్న తల్లుల్లా కేంద్రాల్లో ఆడించి.. విద్యాబుద్ధులు నేర్పించే అంగన్‌వాడీలను రోడ్డుపాలు చేయడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. సంక్రాంతి పండగ లోపు వారి సమస్యలు తీర్చాలని, లేదంటే.. ఆ తర్వాత వామపక్ష, కాంగ్రెస్, తెదేపా, జనసేన వంటి పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని తామే నిర్వహిస్తామని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. అనంత కలెక్టరేట్ ముందు దీక్షా శిబిరాన్ని సందర్శించి సమ్మెకు రామకృష్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో పండగ వాతావరణం ఉందంటూ తన పత్రికలో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చారు. 33 రోజులుగా రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే సంబరాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. వచ్చే జులైలో వేతనం పెంచుతామని అంటున్నారు. అప్పటిదాకా మీ ప్రభుత్వం ఉంటే కదా అంటూ ఎద్దేవా చేశారు. 40 ఏళ్లుగా పని చేస్తున్న వారిని నోటీసు ఇచ్చి ఉద్యోగం తీసేస్తామంటూ బెదిరిస్తావా? అని జగన్‌పై విరుచుకుపడ్డారు. నష్టం వివరాలు పట్టవా?: అంతకుముందు లలితకళా పరిషత్‌లో సీపీఐ నాయకులతో నిర్వహించిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో 460 మండలాలు కరవుతో అల్లాడిపోతుంటే 110 మండలాల్లో మాత్రమే కరవుందని సీఎం వెల్లడించటం ప్రజలను మోసం చేయటమేనన్నారు. తుపాను కారణంగా 11 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే పట్టనట్లు వ్యవహరించటం దుర్మార్గమన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే కాంట్రాక్టర్లను బెదిరించి, కార్మికులను దాచటం ఏంటని ప్రశ్నించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీశ్, జిల్లా కార్యదర్శి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కొరత.. నిర్మాణాల నిలిపివేత



రాయదుర్గం:రాయదుర్గం పట్టణం, మండలంలో వివిధ రకాల కారణాలతో నాడు - నేడు పనులు అటకెక్కాయి. కొన్నిచోట్ల గుత్తేదారుల నిర్లక్ష్యంతో పనులు ఆగిపోగా, మరి కొన్ని చోట్ల నిధులు మంజూరు కాక అదనపు గదుల నిర్మాణాలు ఆగిపోయాయి. సిమెంటు, ఇతర భవన నిర్మాణ సామగ్రి సరఫరా లేదు. ఇరుకు గదుల్లో విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలోని ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన భవన నిర్మాణాలకు నిధులు మంజూరుకాక మొండి గోడలు దర్శనమిస్తున్నాయి. పట్టణం, మండలంలో మొత్తం 77 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొదటి దశలో 45 పాఠశాలల భవన నిర్మాణాలు, ఇతర పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో 30 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణాలతో పాటు వివిధ పనుల కోసం రూ.10.19 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో రూ.3.42 కోట్ల పనులు పూర్తి కాగా రూ.6.77కోట్ల పనులు పూర్తి కావాల్సి ఉంది. నిధులు ఉన్న పాఠశాలలకు సిమెంట్ సరఫరా ఆగిపోయింది. కొన్ని చోట్ల గదులు నిర్మించినా రంగులు వేయలేదు. పట్టణంలోని బాలగంగాధర్ తిలక్ బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.48 లక్షలు మంజూరు కాగా ఇప్పటి వరకూ కేవలం రూ.5.78 లక్షలు మాత్రమే వచ్చాయి. నిధులు లేక నెల రోజులుగా భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి.

## వైకాపాలో బీసీలకు గౌరవం లేదు: తెదేపా

రొద్దం,: సీఎం జగన్ పాలనలో ఇసుక, గనులు తదితర సహజ వనరుల దోపిడీ పెరిగిందని సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షుడు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. రొద్దంలోని ఆర్ మరువపల్లి బీసీ కాలనీ సమీపంలోని ఓ రైస్ మిల్ ఆవరణలో జయహో బీసీ సభ నిర్వహించారు. కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు తెదేపా రాజకీయ ప్రాధాన్యం, ఆర్థిక వెసులుబాటు కల్పించిందన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించింది చంద్రబాబేనని, ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి అన్యాయం చేసిందని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులకు గౌరవం లేదని.. బీసీలకు చెందిన మహిళల హోదాలను భర్త రెడ్డిలదే పెత్తనం, బీసీలు బానిసల్లా ఉంటున్నారని బీకే పార్థసారథి ఆరోపించారు. మంత్రి ఉష కళ్యాదుర్గంలో రూ.200 కోట్లు విలువ చేసే చెరువులను దోచేసిందని, అంగన్‌వాడీ, తదితర శాఖల్లో ఉద్యోగాలకు ఒకొక్కరితో రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు తీసుకున్నట్లు గుండుమల తిప్పేస్వామి, బీకేలు ఆరోపించారు. పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణకు చెందిన తమ్ముళ్లు కూడా అక్రమాలకు పాల్పడినట్లు అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి నరసింహులు, పెనుకొండ నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శబరిమల ఏర్పాట్లపై సర్వత్రా విమర్శలు..
# ప్రభుత్వానికి కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు..

ఓవైపు శరణు ఘోష మరోవైపు భక్తుల అరిగోస.. గతంలో ఎన్నడూలేని విధంగా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతంగా క్యూలైన్‌లో భక్తులు నిరీక్షిస్తున్నారు. రోజుకు 80 వేల నుంచి లక్ష వరకూ భక్తులు వస్తుండటంతో దర్శనానికి సమయం 18 నుంచి 24 గంటల పడుతోంది. భక్తుల రద్దీ అంతకంతకూ పెరుగుతోంది. కొండ కింద పంబ నుంచి సన్నిధానం వరకు క్యూలైన్లు కిక్కిరిసిపోతున్నాయి. ఘాట్ రోడ్డులో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులకు తలెత్తున్న ఇబ్బందులపై కేరళ హైకోర్టు దేవస్థానం బెంచ్ సుమోటో కేసును స్వీకరించింది. మండలం, మకరజ్యోతి కాలంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వెంటనే స్పందించిన సర్కార్ ఉన్నపళంగా బందోబస్తు కోసం జిల్లాల నుంచి




పోలీస్ బలగాలను తరలిస్తున్నారు. డ్రోన్ల సహాయంతో ఎక్కడికక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు చేపడుతున్నారు. రద్దీని క్రమబద్ధీకరించేలా చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో కేరళ సర్కార్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పినరయి సర్కార్ తీరుపై విమర్శలు చేస్తున్నాయి. సరైన ఏర్పాట్లు చేయడం లేదని ఆరోపిస్తున్నాయి.

## సముద్రంలో విదేశీ నౌక హైజాక్..
# రంగంలోకి భారత నేవీ

ఐరోపా ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌకఅరేబియా సముద్రంలో హైజాకకు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళంఅప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. "డిసెంబరు 14 రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ (%ఖఖమీూ%) పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది" అని నేవీ తెలిపింది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు. నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది.

మరోవైపు, ఈ తెల్లవారుజామున భారత యుద్ధనౌక విజయవంతంగా




రుయెన్ నౌకను అడ్డగించినట్లు నేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు (సముద్రపు దొంగలు) నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

## చెరకు రసం నుండి బీ గ్రేడ్ బెల్లం, ఇథనాల్ తయారీపై
# నిషేధం ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం



చెరకు రసం నుండి ఇథనాల్ తయారీపై నిషేధాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇథనాల్ ఉత్పత్తిలో చెరకు రసం, బి-భారీ బెల్లం వాడకాన్ని కొనసాగిస్తామని ఆహార మంత్రిత్వ శాఖ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. దీని కారణంగా 2023-24లో గ్రీన్ ఫ్యూయల్ ఇథనాల్ ఉత్పత్తిలో ఎలాంటి తగ్గుదల ఉండదని స్పష్టం చేసింది. అలాగే సరఫరాకు అంతరాయం ఉండదని కేంద్ర పేర్కొంది. గతంలో ఇథనాల్ ఉత్పత్తిలో చెరుకు రసం వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం,చక్కెర సిరప్ వాడకాన్ని డిసెంబర్ 7 న ప్రభుత్వం నిషేధించింది. దేశీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరగడం, నిరంతరాయంగా సరఫరా అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు కూడా ప్రతి డిస్టిలరీకి ఉత్పత్తి లక్ష్యాలను మళ్లీ జారీ చేస్తాయి. దీని తర్వాత, కంపెనీలు తమ నిర్ణయాన్ని ఆహార మంత్రిత్వ శాఖకు కూడా తెలియజేయాలి. అంతేకాకుండా, చక్కెర మిల్లులు, డిస్టిలరీలు కూడా ఉత్పత్తి సమాచారాన్ని అందించాలి. అలాగే, ఆహార మంత్రిత్వ శాఖకొత్త సూచనల ప్రకారం, స్పిరిట్స్, మద్యం తయారీలో చెరుకు రసం, భారీ బెల్లం ఉపయోగించరాదు. అన్ని బెల్లం ఆధారిత డిస్టిలరీలు ఇథనాల్‌ను తయారు చేయడానికి సి-హెవీ బెల్లాన్ని ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జరిగిన మంత్రుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా తెలిపారు. చెరుకు రసం, బి హెవీ బెల్లం వాడకంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇథనాల్ వినియోగానికి 17 లక్షల టన్నుల చక్కెరను వినియోగించనున్నారు. నిషేధానికి ముందు, ఇథనాల్ ఉత్పత్తిలో 6 లక్షల టన్నుల చక్కెరను ఉపయోగించారు. దేశంలో చక్కెర ఉత్పత్తి దాదాపు 33 మిలియన్ టన్నులకు తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి 3.73 కోట్ల టన్నులు. చెరకు రసం నుంచి ఇథనాల్ తయారీపై నిషేధం విధించడం వల్ల చక్కెర మిల్లుల సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని చక్కెర కంపెనీల సంస్థ %×ూపీూ% పేర్కొంది. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల రూ.15,000 కోట్ల పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయి. అలాగే, ఆకస్మిక నిషేధం చెరకు రైతులకు చెల్లింపులలో జాప్యానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, చెరకు రసంతో ఇథనాల్ తయారీపై నిషేధం విధించిన తర్వాత చక్కెర, ఇథనాల్‌కు సంబంధించిన స్టాక్స్‌లో భారీ పతనం కనిపించింది.

## దేశంలోనే అతిపెద్దదిగా అయోధ్య మసీదు

అయోధ్యకు 25 కి.మీ.ల దూరంలోని ధన్నీపుర్‌లో దేశంలోనే అతిపెద్ద మసీదును నిర్మించనున్నారు. తాజ్‌మహల్ కంటే అందంగా ఉండేలా ఈ మసీదును (%ూఎశీస్త్రఖ ఎశీంనబవ%) సిద్ధం చేయనున్నట్లు మహమ్మద్ బిన్ అబ్దుల్లా మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ముంబయికి చెందిన భాజపా నేత హాజీ అరాఫత్ షేక్ తెలిపారు. 2024లో నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మసీదుకు మక్కాలోని కాబాలో ప్రార్థనలు చేసే ఇమామ్ సహా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తామన్నారు. యూపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మసీదు నిర్మాణం జరగనుంది. 21 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు ఉండే ప్రపంచంలోనే అతిపెద్ద ఖురాన్‌ను మసీదులో ప్రదర్శనకు ఉంచనున్నట్లు అరాఫత్ షేక్ తెలిపారు. 9 వేలమంది మహిళలు, పురుషులు ఒకేసారి ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా నిర్మిస్తామన్నారు.



## భారతీయులకు వీసా
# నిబంధనలను సడలించిన మరో దేశం..

ఇప్పటికే శ్రీలంక, మలేషియా వంటి అనేక దేశాలు భారతీయులకు వీసా ఫ్రీ ని ప్రకటించగా.. తాజాగా మరో దేశం భారతీయులకు వీసా నిబంధనలను తొలగిస్తున్నట్లు ప్రకటించింది . ఇరాన్ తాజాగా భారత్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్‌తో సహా మొత్తం 33 దేశాలకు వీసా నిబంధనలను తొలగిస్తున్నట్లు గురువారం తెలిపింది. ఇరాన్ పర్యాటక మంత్రిత్వ శాఖ ఓపెన్-డోర్ పాలసీ గురించి ప్రస్తావిస్తూ.. ప్రపంచంలోని వివిధ దేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందిచుకోవాలనేది తమ ప్రభుత్వం ఆలోచన అని.. ఈ వీసా నిబంధనల సడలింపు ప్రపంచానికి ఇరాన్ సంకల్పాన్ని తెలియజేస్తుందని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు 33 దేశాలకు వీసా నిబంధనలు సడలించడంతో.. ఇరాన్ దేశం వెళ్లాలంటే వీసా పొందాల్సిన అవసరం లేని దేశాల సంఖ్య మొత్తం 45 కు చేరుకున్నాయి. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ , ఖతార్ పౌరులకు వీసా నిబంధనలను ఇప్పటికే సడలించగా.. అందించిన దేశాల జాబితాలో లెబనాన్, ట్యునీషియా, భారతదేశంలతో పాటు అనేక మధ్య ఆసియా, ఆఫ్రికన్ దేశాలు, ఇతర దేశాలున్నాయని వార్తా సంస్థ తెలిపింది. అదే విధంగా రష్యన్‌ల బృందంగా ఇరాన్ ను సందర్శించాలనుకుంటే మాత్రమే ఈ వీసా నిబంధనలల్లో మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే డిసెంబర్ 1 నుండి భారతీయ పౌరులకు వీసా నిబంధనలను రద్దు చేసినట్లు మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం తెలిపారు. ఆదివారం పుత్రజయలో




జరిగిన తన పీపుల్స్ జస్టిస్ పార్టీ వార్షిక కాంగ్రెస్ సభలో ప్రధాని అన్వర్ మాట్లాడుతూ భారతీయ పౌరులతో పాటు చైనీయులు కూడా 30 రోజుల వరకు వీసా రహితంగా తమ దేశంలో ఉండవచ్చని చెప్పారు. థాయ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన ప్రకారం భారతీయులు నవంబర్ 10, 2023 నుండి మే 10, 2024 వరకు వీసా లేకుండా థాయ్‌లాండ్‌కు వెళ్లడానికి అనుమతినిచ్చింది. భారతీయులు కూడా వీసా లేకుండా గరిష్టంగా 30 రోజులు ఉండవచ్చు అని ప్రకటించారు. శ్రీలంకలో భారతీయులు మార్చి 31, 2024 వరకు వీసా లేకుండా వెళ్లవచ్చు అన్న సంగతి తెలిసిందే..

## భారతదేశంలో కొన్ని దేవాలయాల్లో
# స్త్రీలకు ప్రవేశం నిషేధం.. ఏఏ ఆలయాలంటే..



హిందూ సనాతన ధర్మంలో ప్రకృతి పురుషుడు సమానమే.. ప్రకృతిని స్త్రీగా భావిస్తారు. దైవంగా కొలుస్తారు. అంతేకాదు దేవుడి ముందు పేద ధనిక, స్త్రీ పురుషులనే బేధం లేదని అందరూ సమానమని విశ్వాసం. అదే సమయంలో పూజ విషయంలో కొన్ని నియమ నిబంధనలు ఆచారాలున్నాయి. ముఖ్యంగా స్త్రీలు రుతుక్రమం సమయంలో పూజ చేకూడదని.. ఆలయాలకు వెళ్లరాదని నియమము ఒకటి. మిగిలిన రోజుల్లో దేవాలయాలకు పురుషులతో సమానంగా స్త్రీలు వెళ్లి పూజాదికార్యక్రమాలను నిర్వహిస్తారు. అయితే మన దేశంలో కొన్ని దేవాలయాల్లో స్త్రీలకు ప్రవేశం నిషిద్ధం. ముఖ్యంగా రుతుక్రమం వచ్చే వయసులో కొన్ని ఆలయాలకు వెళ్ళడానికి అనుమతి లేదు. కేరళలోని అయ్యప్ప ఆలయం మాత్రమే కాదు దేశంలో మహిళలకు ప్రవేశం లేని అనేక దేవాలయాలు ఉన్నాయి. అలాంటి కొన్ని దేవాలయాల గురించి ఈ రోజు తెలుసుకుందాం. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉన్న ప్రసిద్ధ విష్ణు దేవాలయం పద్మనాభస్వామి ఆలయం. మన దేశంలో ప్రధాన వైష్ణవ దేవాలయాల్లో ఒకటి. ఈ ఆలయం తిరువనంతపురంలోని ప్రధాన పర్యాటక ప్రదేశాల్లో ప్రసిద్ధి. ఈ ఆలయం శ్రీ విష్ణువు భక్తులకు ప్రధాన పూజా స్థలం. ఈ ప్రదేశంలో విష్ణువు విగ్రహం మొదట వెలుగుకి రాగా.. ఆ స్థలంలో పద్మనాభ ఆలయం నిర్మాణం జరిగిందని నమ్ముతారు. ఈ ఆలయంలోకి మహిళలు ప్రవేశించడం నిషేధం. ఈ ఆఆలయం ప్రపంచంలోనే అత్యంత ధనిక దేవాలయం కూడా. శబరిమల శ్రీ అయ్యప్ప దేవాలయం కేరళలోని అత్యంత పురాతనమైన ప్రసిద్ధ దేవాలయాలలో ఒకటి. అయ్యప్ప ఆలయానికి దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ ఆలయంలోకి 10 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళల ప్రవేశం నిషేధం. రాజస్థాన్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుష్కర్ లోని బ్రహ్మదేవునికి ఆలయం ఉంది. ఈ ఆలయం ప్రఖ్యాతిగాంచింది. అయితే ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న కార్తికేయ ఆలయం కూడా చూడదగ్గది. ఈ ఆలయంలోకి మహిళల ప్రవేశం కూడా నిషేధం. ఈ ఆలయం ఛత్తీస్‌గఢ్‌లోని చాలా ప్రసిద్ధ దేవాలయం. ఈ ఆలయంలో ప్రత్యేకమైన సంప్రదాయం ఉంది. ఈ సంప్రదాయం ప్రకారం ఈ ఆలయంలో మహిళలకు ప్రవేశం నిషేధం. అయితే అమ్మవారిని ఆలయం బయటి నుండి సందర్శించవచ్చు. 400 సంవత్సరాల పురాతనమైన ఈ ఆలయంలో పురుషులకు మాత్రమే లోపలికి దర్శనం. శని శింగణాపూర్ దేవాలయం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో ఉంది. ఇక్కడ కూడా మహిళలు లోపలికి వెళ్లి దర్శనం చేసుకోకూడదు. బయటి నుంచే దర్శనం చేసుకోవాలనే నిబంధన ఉంది. అయితే కొంతమంది మహిళలు ఈ సంప్రదాయాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించి అనుమతి ఇవ్వమని ర్యాలీ కూడా చేపట్టారు.

## పాకిస్తాన్‌లో పుట్టుకొచ్చిన కొత్త ఉగ్ర సంస్థ..
# పోలీసులే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు .. ఐదుగురు మృతి



పాకిస్థాన్‌లో మళ్ళీ ఉగ్రవాదులు పంజా విసిరారు. పాక్ వాయువ్య ప్రాంతంలోని ప్రాంతీయ పోలీసు ప్రధాన కార్యాలయంపై ముష్కరులు దాడి చేశారు.ఈ దాడిలో ముగ్గురు పోలీసులు మరణించగా, ముగ్గురు గాయపడినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం కూడా ఇదే ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు 23 మంది సైనికులు మరణించారు. ఈదాడి జరిగిన పోలీసు లైన్ ఖైబర్ పఖ్తుంక్వా లోని ట్యాంక్ జిల్లాలో ఉంది. దీంతో పాటు చెక్ పోస్ట్‌పై ఉగ్రవాదుల దాడిలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు సమాచారం. పీటీఐ ప్రకారం ట్యాంక్ జిల్లా పోలీసు అధికారి ఇష్తికార్ షా చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక ఉగ్రవాది ఆత్మాహుతి దాడి చేసినట్లు.. బాంబుతో తనను తాను పేల్చుకోవడంతో ఈ దాడి జరిగిందని చెప్పారు. పేలుడు జరిగిన వెంటనే పోలీసులు స్పందించి ఆ మొత్తం ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికి గురించి హెచ్చరించామని, పోలీసు లైన్‌లో ఉన్న సైనికులందరినీ సురక్షితంగా తరలించామని పేర్కొన్నారు. లేదంటే ఈ దాడి మరింత పెద్దదిగాజరిగి ఉండేదని అధికారి తెలిపారు. పోలీస్ లైన్లపై దాడికి కొత్త ఉగ్రవాద సంస్థ'అన్సారుల్ జిహాద్' బాధ్యత వహించిందని పోలీసు అధికారి తెలిపారు. ప్రస్తుతం మిగిలిన ఉగ్రవాదుల కోసం పోలీసులు ఆ ప్రాంతమంతా గాలింపు చర్యలు చేపట్టారు. దాడిలో గాయపడిన పోలీసులను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. మూడు రోజుల క్రితంవాయువ్య పాకిస్థాన్‌లో తీవ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో కనీసం 23 మంది సైనికులు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రీక్-ఏ-జిహాద్ పాకిస్థాన్ (టీజేపీ) ప్రకటించింది. తెహ్రీక్-ఎ-జిహాద్ అనేది పాకిస్తాన్‌లోని నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్‌తో ముడిపడి ఉన్న కొత్త ఉగ్రవాద సంస్థ. నవంబర్ 4న లాహోర్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ మియాన్‌వలీ ట్రైనింగ్ ఎయిర్ బేస్‌పై కూడా టీజేపీ ఉగ్రవాదులు దాడి చేశారు.

## అమెరికా ఆరోపణలపై భారత్ సీరియస్..!
# విచారణ కోసం కమిటీ ఏర్పాటు..!



అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ కథనాన్ని ప్రచురించింది. ఇందులో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే భారత్ స్పందించింది. తాజాగా ఈ వ్యవహారంపై విచారణ కమిటీని వేశారు. అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం అవస రమైన చర్యలు తీసుకుంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతి నిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. భారత్-అమెరికా భద్రతా సహకా రంపై చర్చ సందర్భంగా వ్యవస్థీకృత నేరస్థులు, గన్ రన్నర్స్, ఉగ్రవాదులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్ తనవంతుగా అమెరికా పక్షం నుంచి సమాచారాన్ని సేకరించింది, దాన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు.ఎందుకంటే మన జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూను హతమార్చేందుకు పన్నిన కుట్రను అమెరికా భగ్నం చేసిందని బ్రిటిషన్ దినపత్రిక కథనంలో పేర్కొంది. ఈ కుట్రలో భారతదేశం ప్రమేయం ఉందని అమెరికా ఆరోపించడంతో పాటు భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. అయితే, హత్య ఘటన ఎప్పుడు జరిగిందో మాత్రం పేర్కొనలేదు.

# గుజరాత్ జెయింట్స్‌కు కొత్త హెడ్‌కోచ్..

మరికొద్దిరోజుల్లో ఢిల్లీ, బెంగళూరు వేదికలుగా జరుగబోయే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో ప్రముఖ వ్యాపారవేత్త గౌతం అదానీ ఆధ్వర్యంలోని గుజరాత్ జెయింట్స్ జట్టు కొత్త హెడ్‌కోచ్‌తో బరిలోకి దిగబోతోంది.

ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖెల్ క్లింగర్‌కు ఆ జట్టు హెడ్‌కోచ్ బాధ్యతలు అప్పజెప్పింది. గత సీజన్‌లో గుజరాత్ జెయింట్స్‌కు రేచల్ హేన్స్ హెడ్‌కోచ్‌గా వ్యవహరించింది. కానీ గత సీజన్‌లో ఆ జట్టు దారుణ వైఫల్యాలతో పాయింట్లపట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచిన విషయం విదితమే.

ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున అవకాశాలు దక్కించుకోకపోయినా దేశవాళీ క్రికెట్‌లో మాత్రం పరుగుల వరద పారించాడు. 182 ఫస్ట్ క్లాస్ గేమ్స్‌లో క్లింగర్.. 11,320 పరుగులు చేశాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో 7,449 పరుగులు చేయగా, టీ20 కెరీర్‌లో 5,960 రన్స్ చేశాడు. జాతీయ జట్టు తరఫున అవకాశాలు దక్కించుకోలేకపోయిన క్లింగర్.. ఆసీస్ తరఫున మూడు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా పరిచయం లేని క్లింగర్.. బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో మెల్‌బోర్న్ రెనెగ్రేడ్స్ కు రెండు సీజన్ల పాటు హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు. అంతకుముందు ఉమెన్స్ బిగ్ బాష్



లీగ్‌లో సిడ్నీ థండర్స్‌కు అసిస్టెంట్ కోచ్‌గా పనిచేశాడు. హెడ్‌కోచ్‌గా క్లింగర్ బాధ్యతలు చేపట్టబోతున్న గుజరాత్ జెయింట్స్ జట్టుకు మెంటార్‌గా మిథాలీ రాజ్ ఉండగా నూషిమ్ అల్ ఖాదిల్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తోంది. మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ ఫిబ్రవరి 23 నుంచి మొదలుకానున్న విషయం తెలిసిందే. గుజరాత్ తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 25న డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌తో ఆడనుంది.

# దక్షిణాఫ్రికాతో సెమీఫైనల్.. టాస్ గెలిచిన భారత్

అండర్ 19 ప్రపంచకప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న భారత జట్టు కీలక మ్యాచ్‌కు సిద్ధమైంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన దక్షిణాఫ్రికాతో సెమీఫైనల్లో తలపడుతోంది.

విల్లోమూరె పార్క్‌లో జరుగుతున్న పోరులో టాస్ గెలిచిన భారత కెప్టెన్ ఉదయ్ సహరన్ బౌలింగ్ తీసుకున్నాడు. టీమిండియా ఏ మార్పులు లేకుండా బరిలోకి దిగుతుండగా.. ప్రొటిస్ జట్టు ఒక్క మార్పుతో ఆడుతోంది.

భారత జట్టు : ఆదర్శ్ సింగ్, అర్షిన్ కులకర్ణి, ముషీర్ ఖాన్, ఉదయ్ సహరన్(కెప్టెన్), ప్రియాన్షు మోలియా, సచిన్ ధాస్, అరవెల్లి అవినాష్(వికెట్ కీపర్), మురుగన్ అభిషేక్, రాజ్ లింబానీ, నమన్ తివారీ, సౌమీ పాండే.

దక్షిణాఫ్రికా జట్టు : లుమాన్ డ్రె ప్రిటోరియస్(వికెట్ కీపర్), స్టీవ్ స్టోల్క్, డేవిడ్ టీగర్, రిచర్డ్ సెలెట్స్‌వనే, డెవాన్ మరైస్, జువాన్ జేమ్స్(కెప్టెన్), ఒలివర్ వైట్‌హెడ్, రిలే నోర్టన్, ట్రిస్టన్ లూస్, కొబని మొకీన, క్వెనా మఫాకా.

డిఫెండింగ్ చాంపియన్‌గా టోర్నీలో అడుగుపెట్టిన భారత్ లీగ్ దశలో



ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోలేదు. కుర్రాళ్లు ముషీర్, ఉదయ్, కులకర్ణిలు శతకాలతో జోరు కొనసాగిస్తున్నారు. దాంతో, వరుసగా రెండో సారి ట్రోఫీ గెలవాలనే కసితో ఉంది. మరోవైపు సొంతగడ్డపై దక్షిణాఫ్రికాను తక్కువ అంచనా వేస్తే భారీ మూల్యం చెల్లించుకున్నట్టే. ఆ జట్టు పేసర్ క్వెనా మఫాకా భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటికే అతడు 18 వికెట్లు పడగొట్టాడు. అందులో మూడు ఐదు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి.

## రోహిత్‌ను అందుకే తప్పించాం..

# పాండ్యాకు కెప్టెన్సీ సరైన నిర్ణయమే

ఐపీఎల్ 17వ సీజన్ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన రోహిత్ శర్మ ను కాదని హార్దిక్ పాండ్యా కు పగ్గాలు అప్పగించడాన్ని ముంబై ఫ్యాన్స్ జీర్ణించుకోలేక పోయారు. సోషల్ మీడియాలో వేలాది మంది ఫాలోవర్స్ ఆ ఫ్రాంఛైజీకి గుడ్ బై చెప్పారు. రోహిత్‌ను సారథిగా తప్పించడంపై ముంబై హెడ్‌కోచ్ మార్క్ బౌచర్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు.



'రోహిత్ రెండు సీజన్లు బ్యాటుతో పెద్దగా రాణించ లేదు. కానీ కెప్టెన్‌గా మాత్రం ఆకట్టుకున్నాడు. అతడిలోని మునపటి ఆటగాడిని మేము చూడాలనుకుంటున్నాం. కెప్టెన్సీ భారం లేకుండా రోహిత్ స్వేచ్ఛగా ఆడాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంద'ని బౌచర్ తెలిపాడు.

'సారథిగా రోహిత్‌పై ఉన్న ఒత్తిడిని తగ్గించాలనుకున్నాం. ముఖంపై నవ్వుతో బ్యాటింగ్ చేసే హిట్‌మ్యాన్‌ను చూడాలనేది మా అందరి లక్ష్యం. ఇక హార్ధిక్ విషయానికొస్తే.. అతడు ముంబై ఆటగాడే. మరో ఫ్రాంచైజీకి వెళ్లి కెప్టెన్‌గా ట్రోఫీ గెలిచాడు. రెండో ఏడాది ఆ జట్టును రన్నరప్‌గా నిలిపాడు. అతడి నాయకత్వ లక్షణాలు అమోఘం. కెప్టెన్సీ మార్పు అనేది క్రికెట్ పరమైన నిర్ణయం. ఇకపై రోహిత్ స్వేచ్ఛగా ఆడొచ్చు. పరుగులు సాధించడంపై దృష్టి పెట్టవచ్చు' అని బౌచర్ తెలిపాడు. అయితే.. బౌచర్ వ్యాఖ్యల్ని రోహిత్ భార్య రితికా సజ్‌దేహ్ కొట్టిపారేసింది. బౌచర్ చెప్పినవ వాటిలో చాలా అబద్దాలు ఉన్నాయని ఆమె ఆరోపించింది.

ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ విజయవంతమైన జట్లలో ఒకటిగా నిలవడం వెనక రోహిత్ శర్మ కృషి ఎనలేనిది. ఆటగాడిగా, కెప్టెన్‌గా రాణిస్తూనే ముంబైకి ఏకంగా ఐదు టైటిళ్లు అందించాడు. అతడిసారథ్యంలోని ముంబై 2013, 2015, 2017, 2019తో పాటు 2020లో ఐపీఎల్ ట్రోఫీని అందుకుంది. అయితే.. 15వ సీజన్‌లో సమిష్టి వైఫల్యంతో నిరాశపరిచిన ముంబై.. 16వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరుకుంది. 15వ సీజన్‌లో హిట్‌మ్యాన్ 268 పరుగులతో నిరాశపరిచాడు. కానీ, 2023లో ఈ విధ్వంసక ఓపెనర్ దంచికొట్టాడు. 16 మ్యాచుల్లో 332 రన్స్ కొట్టి ముంబై ప్లే ఆఫ్స్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు.

ఐపీఎల్ 17వ సీజన్ మార్చి 23 నుంచి ప్రారంభం కానుంది. వరల్డ్ కప్‌లో గాయపడిన పాండ్యా ఈ మధ్యే కోలుకొని ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాడు. బరోడా మైదానంలో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియో విడుదల చేశాడు. దాంతో, ఐపీఎల్ 2024 ఎడిషన్‌లో అతడు ముంబై కెప్టెన్‌గా బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది.

# బజ్‌బాల్ ఒక అట్టర్‌ప్లాఫ్ ఫార్ములా..

భారత పర్యటనలో భాగంగా వైజాగ్ వేదికగా సోమవారం ముగిసిన రెండో టెస్టులో నాలుగో ఇన్నింగ్స్‌లో 399 పరుగుల ఛేదనలో 292 పరుగులకే ఆలౌట్ అయి భారీ పరాభవాన్ని మూటగట్టుకుంది.

గడిచిన రెండేండ్లుగా బజ్‌బాల్ ఆటతో స్వదేశంతో పాటు విదేశాల్లోనూ మెరుపులు మెరిపిస్తున్న ఆ జట్టు.. భారత్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తున్నది. హైదరాబాద్ టెస్టులో అద్భుత ఆటతో నెగ్గిన ఆ జట్టు వైజాగ్‌లో మాత్రం ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయింది. విశాఖపట్నంలో బెన్ స్టోక్స్ సేన ఓటమితో ఇంగ్లండ్ దిగ్గజ ఆటగాడు జెఫ్రీ బాయ్‌కాట్.. ఇంగ్లీష్ టీమ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బజ్‌బాల్ అనేది ఓ అట్టర్ ప్లాఫ్ అని ఇదే ఆటతీరుతో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఓడినా ఆ జట్టు గుణపాఠం నేర్చుకోలేదని బాయ్‌కాట్ ఘాటుగా స్పందించాడు.

వైజాగ్ టెస్టు తర్వాత టెలిగ్రాఫ్‌కు రాసిన ఓ వ్యాసంలో బాయ్‌కాట్ స్పందిస్తూ 'హెడ్‌కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్, కెప్టెన్ బెన్ స్టోక్స్‌లు ఎప్పుడూ దూకుడు దూకుడు దూకుడు అని పరితపిస్తున్నారు. టెస్టులను జనరంజకం చేస్తున్నామని చెప్పుకుంటున్న వాళ్లు కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయినా ఫర్వాలేదని అంటున్నారు. కానీ ఓడిపోతే కీర్తి ఎలా వస్తుంది..? బజ్‌బాల్ ఆటతీరు గొప్ప ఎంటర్‌టైనరే కావొచ్చు. కానీ అన్ని సందర్భాల్లో అదే ఆట కుదరదు. ఇవాళ ఇంగ్లండ్ మ్యాచ్‌ను వదిలేసింది. బజ్‌బాల్ ఒక ఫెయిల్యూర్ అని మరోసారి నిరూపితమైంది..'అని పేర్కొన్నాడు. గతేడాది యాషెస్ సందర్భంగా బాయ్‌కాట్ ఇంగ్లండ్ టీమ్‌పై ఇవే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం



విదితమే. బజ్‌బాల్ ఆటతీరుపై ఆయన మొదట్నుంచీ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు.

రెండో టెస్టు నాలుగో ఇన్నింగ్స్‌లో 400 పరుగుల ఛేదనలో కనీసం ఒక్క బ్యాటర్ అయినా సెంచరీ కంటే ఎక్కువ పరుగులు చేసి ఉండాల్సిందని కానీ ఇంగ్లండ్ మాత్రం అలా చేయక మూల్యం చెల్లించుకుందని బాయ్‌కాట్ వివరించాడు. బజ్‌బాల్ మాయలో పడ్డ ఇంగ్లండ్ కామన్‌సెన్స్‌తో ఆడటం మరిచిపోయిందని, ఎప్పుడు అటాక్ చేయాలో ఎప్పుడు డిఫెండ్ చేయాలనేది టెస్టులలో కీలకమని బాయ్‌కాట్ రాసుకొచ్చాడు.

ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లో ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ గెలవగా వైజాగ్ టెస్టులో భారత్ గెలిచింది. తద్వారా సిరీస్‌ను 1-1 తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య మూడో టెస్టు ఈనెల 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా మొదలుకానుంది.

# టెస్టుల్లో 31వ సెంచరీ.. ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు కొట్టేస్తాడా..!

స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్టు సిరీస్ లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు.

మంచినీళ్లు తాగినంత సులువుగా మూడంకెల స్కోర్ చేస్తూ రికార్డులు బద్ధలు కొడుతున్నాడు. బే ఓవల్ లో జరుగుతున్న మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు.

సఫారీ కుర్ర పేస్ దళాన్ని చీల్చిచెండాడుతూ 132 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 109 రన్స్ బాదాడు. తద్వారా ఈ స్టార్ ఆటగాడు సుదీర్ఘ ఫార్మాట్‌లో 31వ సెంచరీ నమోదు చేశాడు. దాంతో, టెస్టుల్లో అత్యధిక సార్లు మూడంకెల స్కోర్ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ తో పాటు ఫ్యాబ్ 4లో ఉన్న విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన విలియమ్సన్.. ఇప్పుడు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ రికార్డును బ్రేక్ చేశాడు. మరొక సెంచరీ కొడితే ఈ కివీస్ మాజీ సారథి ..ఆస్ట్రేలియా రన్ మెషిన్ స్టీవ్ స్మిత్ సరసన నిలుస్తాడు. ప్రస్తుతం స్మిత్ 32 శతకాలతో టాప్‌లో కొనసాగుతున్నాడు.

బే ఓవల్ టెస్టులో టామ్ లాథమ్(20), డెవాన్ కాన్వే(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా.. రచిన్ రవీంద్ర(240) డబుల్ సెంచరీతో



విజృంభించగా.. విలియమ్సన్(118) సెంచరీతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. అనంతరం సఫారీలను 162 పరుగులకే చుట్టేసిన కివీస్.. రెండో ఇన్నింగ్స్‌లో దూకుడుగా ఆడుతోంది. విలియమ్సన్ సెంచరీతో న్యూజిలాండ్ ఆధిక్యం 500 దాటింది.

మూడో రోజు ఆట ముగిసే సరికి న్యూజిలాండ్ 4 వికెట్ల నష్టానికి 179 రన్స్ కొట్టింది. టామ్ బండెల్ 5 నాటౌట్,, డారిల్ మిచెల్(11 నాటౌట్‌గా నిలిచారు. ప్రస్తుతానికి కివీస్ 528 పరుగుల భారీ ఆధిక్యంలో ఉంది. కుర్రాళ్లతో నిండిన దక్షిణాఫ్రికా నాలుగో రోజు అద్భుతం చేస్తే తప్ప ఓటమిని నుంచి బయటపడడం కష్టం.

# ఐపీఎల్ కెప్టెన్లలో రాహులే సంపన్నుడు..

ప్రపంచంలోని టీ20 లీగ్స్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎంత పాపులరో తెలిసిందే. 16 సీజన్లుగా అభిమానులను అలరిస్తున్న ఈ మెగా లీగ్ త్వరలోనే షురూ కానుంది. అశేష ప్రేక్షకాదరణ కలిగిన ఈ లీగ్ 17వ సీజన్‌ను మార్చి 22న టోర్నీని ప్రారంభించేందుకు బీసీసీఐ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..? గెలుపు గుర్రాల కోసం కోట్లు కుమ్మరించేందుకు వెనుకాడని ఫ్రాంఛైజీలు సారథులకు భారీగానే డబ్బులు ముట్టజెప్పుతున్నాయి. ఐపీఎల్ 10 జట్లలో కెప్టెన్‌గా అత్యధికంగా ఆర్జిస్తున్నది ఎవరో తెలుసా..? కేఎల్ రాహుల్ . ఈ స్టార్ ఆటగాడికి లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఏకంగా రూ. 17 కోట్లు కోట్లు చెల్లిస్తోంది. మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ రాహుల్ లక్నోను రెండుసార్లు ప్లే ఆఫ్స్‌కు చేర్చాడు. గతంలో రాయల్ చాలెంజర్స్ సారథిగా ఉన్న విరాట్ కోహ్లీ కూడా రూ. 17 కోట్లు అందుకున్నాడు. నిరుడు కెప్టెన్‌గా వైదొలిగాక విరాట్ ప్రతి సీజన్‌కు రూ. 15 కోట్లు ముడుతున్నాయి.రాహుల్ తర్వాత పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్నకెప్టెన్ రిషబ్ పంత్ . ఈ డాషింగ్ బ్యాటర్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ రూ.16 కోట్లు చెల్లిస్తోంది.

అయితే.. రెండేండ్ల కింద కారు యాక్సిండెట్తో ఆటకు దూరమైన పంత్ 16వ సీజన్‌లో ఆడలేదు. ఈమధ్యే కోలుకున్న ఈ చిచ్చరపిడుగు 17వ సీజన్‌లో ఢిల్లీ కెప్టెన్‌గా పునరామనం చేయనున్నాడు. 17వ సీజన్ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ సారథిగా ఎంపికైన హార్దిక్ పాండ్యా



రూ.15 కోట్లతో మూడో స్థానంలో ఉన్నాడు.

పదిహేనో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన సంజూ శాంసన్ కు మేనేజ్‌మెంట్ ఏకంగా రూ. 12 కోట్లు ఇస్తోంది. మరోవైపు భారత లెజెండరీ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ సారథిగా రూ. 12 కోట్లు ఆర్జిస్తున్నాడు.

ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా తిరిగి ఎంపికైన శ్రేయాస్ అయ్యర్ రూ.12.25 కోట్లు అందుకోనున్నాడు. పంజాబ్ కింగ్స్ సారథి శిఖర్ ధావన్ రూ. 8.25 కోట్లు, గుజరాత్ టైటాన్స్ కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రూ.8 కోట్లు, ఆర్సీబీ నాయకుడు ఫాఫ్ డూప్లెసిస్ రూ. 7 కోట్లు ఆర్జిస్తున్నారు. 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను నడిపించిన ఎడెన్ మర్క్‌రమ్ రూ.2.6 కోట్లుకు అందుకున్నాడు.

# ఒలిపింక్ విజేతకు ఊహించని షాక్.. తొలి

## మ్యాచ్‌లోనే అనర్హతకు గురైన లొవ్లీనా

బల్గేరియాలో జరుగుతున్న 75వ స్ట్రాండ్‌జా మెమోరియల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత స్టార్ బాక్సర్ లొవ్లీనా బొర్గొహైన్‌కు ఊహించని షాక్ తగిలింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లోనే ఆమె అనర్హతకు గురైంది. టోక్యో ఒలింపిక్స్ లో కాంస్య పతకంతో మెరిసిన లొవ్లీనా 75 కిలోల విభాగంలో ఐర్లాండ్‌కు చెందిన ఒ రూర్కే అఫీతో పోటీ పడింది. అయితే.. అదనపు గ్రిప్పింగ్ ఉపయోగించినందుకు మూడోసారి వార్నింగ్ ఇచ్చిన రిఫరీలు చివరకు మూడో రౌండ్‌లో ఆమెను డిస్‌క్వాలిఫై చేశారు. ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తుపై కన్నేసిన లొవ్లీనా మొదటి రెండు రౌండ్లలో 3-2తో ఆధిక్యంలో ఉంది. అయితే.. ఆ తర్వాత ఐర్లాండ్ బాక్సర్ రూర్కే పంచ్‌లతో భారత బాక్సర్‌పై విరుచుకుపడింది. ఆమెను నిలువరించేందుకు లొవ్లీనా గట్టిగానే ప్రయత్నించింది. బౌట్ ఆసాంతం రూర్కేపై పంచ్‌లు కురిపించింది.కానీ, మూడు



హెచ్చరికల కారణంగా చివరకు రిఫరీలు ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు. మరోవైపు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్, సాక్షి చౌదరీ తొలి రౌండ్‌లో విజయం సాధించారు. నిఖత్ 3-2తో మంగోలియా బాక్సర్ ఒయున్‌ట్సేట్సెగ్ యెషుగెన్‌ను చిత్తు చేసింది.

# సచిన్ కొడుకుకు ఏమైంది..?

## కనీసం ఒక్క మ్యాచ్‌లో కూడా

రంజీ ట్రోఫీ సీజన్ 2023-24లో సచిన్ టెండూల్కర్ తనయుడు, గోవా ఆల్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ తన పేలవ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తాజాగా తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లోనూ అర్జున్ పేలవ ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అర్జున్ విఫలమయ్యాడు. బౌలింగ్‌లో కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయిన జూనియర్ టెండూల్కర్.. బ్యాటింగ్‌లో రెండు ఇన్నింగ్స్‌లు కలిపి కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. ఓవరాల్‌గా ఈ ఏడాది సీజన్ రంజీ ట్రోఫీలో ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన అర్జున్ టెండూల్కర్.. 9 ఇన్నింగ్స్‌లలో 182 పరుగులు మాత్రమే చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే ఉన్నాయి. అటు బౌలింగ్‌లోనూ అంతంతమాత్రమే. కేవలం బౌలింగ్‌లో నాలుగు వికెట్లు మాత్రమే తీసాడు. కాగా తన ఫస్ట్‌క్లాస్ కెరీర్‌ను ముంబై తరపున ఆరంభించిన అర్జున్.. ఇప్పుడు గోవాకు ప్రాతినిధ్యం వహించాడు. జట్టులో పెద్దగా అవకాశాలు రాకపోవడంతో ముంబై క్రికెట్ ఆసోషియేషన్ నుంచి ఎన్‌వోసీ తీసుకుని గోవా జట్టుతో చేరాడు. అక్కడ అవకాశాలు



వచ్చినప్పటికీ వాటిని సద్వినియోగ పరుచుకోవడంలో విఫలమవుతున్నాడు. తన ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన అర్జున్ టెండూల్కర్.. 882 పరుగులతో పాటు 16 వికెట్లు పడగొట్టాడు. కాగా ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున అర్జున్ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**